V3 NEWS
లక్ష్యం సమాజహితం

www.vishvambhara.com
తెలుగు దినపత్రిక
# విశ్వంభర
అక్షరం సాక్షిగా..
ఆదివారం
26-05-2024
సంపుటి : 01 | సంచిక : 23 | పేజీలు : 08 | వెల : 5/-
తెలంగాణ / ఆంధ్రప్రదేశ్


Ln. డా॥ కాచం సత్యనారాయణ
M.A,MSW,PGDCJ,LLB

# రేవంత్ ముద్ర

## తెలంగాణలో తన మార్క్ పాలన

కేసీఆర్‌ను మర్చిపోయేలా సమూల మార్పులు

సంక్షేమ పథకాల పేర్లూ ఛేంజ్

జిల్లాల సంఖ్య 33 నుంచి 17కు కుదింపు?

మారనున్న రాష్ట్ర అధికార గీతం,

తెలంగాణ తల్లి విగ్రహ రూపు రేఖలు

ఏడాదిలోపు 'సీఎం రేవంత్' ముద్ర పడేలా చర్యలు

జూన్ 2న కీలక ప్రకటన చేయనున్న సీఎం?



**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణలో రాజకీయం కొత్త టర్న్ తీసుకుంది. సీఎం రేవంత్ రెడ్డి పూర్తిగా తన మార్క్ రాజకీయంతో ముందుకు వెళ్తున్నారు. గతంలో చెప్పిన విధంగానే కేసీఆర్ ముద్ర లేకుండా చేసేందుకు అడుగులు వేస్తున్నారు. తాజాగా లోక్ సభ ఎన్నికల్లో మెజార్టీ సీట్లు సాధిస్తామని రేవంత్ ధీమాగా ఉన్నారు. ఇక ఇదే ఊపుతో పంచాయితీ ఎన్నికలు సిద్ధం అవుతున్నారు. ఇదే సమయంలో కేసీఆర్ గతంలో అమలు చేసిన నిర్ణయాల పైన సమీక్ష చేస్తున్నారు. త్వరలో వాటిపై కీలక నిర్ణయాలు తీసుకోనున్నారని తెలుస్తుంది.

**జిల్లాల పునర్ వ్యవస్థీకరణ**

పాలనలో పూర్తిగా తన ముద్ర ఉండేలా సీఎం రేవంత్ వ్యవహరిస్తున్నారు. గతంలో కేసీఆర్ తీసుకున్న నిర్ణయాల పైన సమీక్ష చేస్తున్నారు. గతంలో టీఎస్ ఉండగా.. ఇప్పుడు ఆ స్థానంలో టీజీ తీసుకొచ్చారు. అదే విధంగా కేసీఆర్ హాయంలో జిల్లాల సంఖ్య నాడు పది ఉండగా వాటిని 33కి పెంచారు. కానీ, రేవంత్ 33 జిల్లాలను 17కు కుదించబోతున్నట్లు తెలుస్తుంది. మిగతా2లో...

### ఆగస్టు తర్వాత కీలక మార్పులు

తెలంగాణలో ప్రస్తుతం అమల్లో ఉన్న మొత్తం 12 పథకాలకు మార్పులు జరగబోతున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. టీఎస్-ఐపాస్ పాలసీని విభజించి వేర్వేరు పాలసీలను రూపొందించబోతున్నారు. విద్యార్థులకోసం రూపొందించిన 'సీఎం బ్రేక్ ఫాస్ట్'కి కూడా ప్రత్యామ్నాయం వెదికే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. పాలనలో బీఆర్ఎస్ మార్క్ లేకుండా చేయాలనేది రేవంత్ రెడ్డి ఆలోచన. లోక్ సభ ఎన్నికల హడావిడి పూర్తయ్యాక, స్థానిక ఎన్నికలకు ఏర్పాట్లు చేస్తారు. ఆ తర్వాత క్రమక్రమంగా ఒక్కో మార్పు తెరపైకి వస్తుంది. ఏడాది చివర్లోగా ఈ మార్పులన్నీ అమలులోకి వస్తాయనే చర్చ సాగుతోంది. అయితే, అన్నింటి పైనా అసెంబ్లీలో చర్చించిన తరువాతనే నిర్ణయాలు ఉంటాయని చెబుతున్నారు.



మార్పు కోసం కాంగ్రెస్‌ను

## గెలిపించాలి

### అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతుగా నిలిచాం

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా హస్తం పార్టీకే మా మద్దతు
- టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం
- ప్రజా సంక్షేమం వర్ధిల్లాలంటే తీన్మార్ మల్లన్నగెలవాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని
- సీఎం రేవంత్ రెడ్డితో సీపీఐ, సీపీఎం, టీజేఎస్ నేతల భేటీ

**విశ్వంభర, హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సీపీఐ, సీపీఎం, తెలంగాణ జన సమితి నేతలు భేటీ అయ్యారు. ఈ సమావేశానికి ప్రొఫెసర్ కోదండరాం, ప్రొఫెసర్ విశ్వేశ్వర్ రావు, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జూలకంటి రంగారెడ్డి, ఎస్.వీరయ్య, మిగతా2లో...

## నటి హేమకు ఝలక్

### రేవ్ పార్టీ కేసులో నోటీసులు

- 27న విచారణకు రావాలన్న బెంగళూరు పోలీసులు
- బ్లడ్ శాంపిల్‌లో డ్రగ్ పాజిటివ్ రిపోర్ట్
- తను పార్టీలో లేనని బుకాయించిన హేమ



2

ముగిసిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ

## ఉప ఎన్నికల ప్రచారం

- ఉప ఎన్నికల బరిలో 52 మంది అభ్యర్థులు
- సోమవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్
- మూడు జిల్లాల్లో 605 పోలింగ్ బూత్‌ల ఏర్పాటు
- ఓటు హక్కు వినియోగించుకోనున్న 4,63,839 మంది గ్రాడ్యుయేట్స్



2

ఆరో దశ లోక్‌సభ ఎన్నికల

## పోలింగ్ సమాప్తం

- 58 లోక్ సభ స్థానాలకు జరిగిన ఓటింగ్
- 6 రాష్ట్రాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాల్లో పోలింగ్
- బెంగాల్‌లో అత్యధికంగా 77.99 శాతం ఓటింగ్ నమోదు



2

# దొంగలకు సద్దులు మోస్తుండ్రు..

## సీఎంఆర్ ఇవ్వకున్నా.. ధాన్యం అలాట్..

ఒక్క సూర్యాపేటలో రూ.500 కోట్లు గోల్‌మాల్

వివాదస్పదంగా అధికారుల తీరు

సీఎంఆర్‌లో సూర్యాపేట జిల్లా వెనుకంజ..

రాజకీయ ఒత్తిళ్లా.. భారీ ముడుపులా..

జిల్లాలో ఏటా ఇదే తంతు..

2



బీజేపీకి మత రాజకీయాలే

## ఎజెండా

- ఎన్నికల్లో గెలుపు ఇండియా కూటమిదే
- పంజాబ్ రాష్ట్రంలోని ఫరీద్ కోట్ లోక్ సభ ప్రచారంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

2

పౌర సరఫరాల శాఖలో

## అతిపెద్ద స్కామ్

- రైస్ మిల్లర్లతో నాయకులు కుమ్మక్కు
- ఏ నాయకుడికి ఎంత ముట్టిందో విచారణ చేయాలి
- వేల కోట్లు దోచుకొని ఢిల్లీకి పంపిస్తున్న కాంగ్రెస్ నేతలు
- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఎంపీ బండి సంజయ్

2

## రాహుల్ బాబా.. మేం మోదీ సేవకులం..

**విశ్వంభర, హిమాచల్ ప్రదేశ్:** పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే) భారత్ లో అంతర్భాగమని, దాన్ని స్వాధీనం చేసుకుంటామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా మరోసారి స్పష్టం చేశారు. తమను భయపెట్టడానికి కాంగ్రెస్ పార్టీ పొరుగు దేశం(పాకిస్థాన్) వద్ద అణు బాంబులు ఉన్నాయని వ్యాఖ్యానిస్తోందని విమర్శించారు. చివరి రెండు దశల్లో ఎన్‌డీఏ 400 సీట్ల లక్ష్యాన్ని సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం కేవలం 40 సీట్లకే పరిమితమవుతుందని ఎద్దేవా చేశారు. శనివారం హిమాచల్ ప్రదేశ్‌లోని ఉనాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో అమిత్ షా మాట్లాడారు. "కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ప్రధాని ఎవరు అవుతారో తెలియదు. హిమాచల్ ప్రదేశ్‌లో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ఆరు అసెంబ్లీ స్థానాల ఉప ఎన్నికల్లో కమలం పార్టీని గెలిపించాలి. ఎన్‌డీఏ 400 సీట్లు సాధించడానికి రాష్ట్ర ప్రజలు సహకరించాలి. అభివృద్ధి అనేది బీజేపీకి అలవాటే. పీఓకే గురించి మేం మాట్లాడితే కాంగ్రెస్ నేతలు పాకిస్థాన్ వద్ద



అణు బాంబులు ఉన్నాయని భయపెడుతున్నారు. రాహుల్ బాబా మేం మోదీ సేవకులం. అణుబాంబులకు భయపడం. పీఓకే భారత్‌కు చెందిన భూభాగం. దాన్ని స్వాధీనం చేసుకుంటాం" అని అమిత్ షా హిమాచల్ ప్రదేశ్‌లో ఉనాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో వ్యాఖ్యానించారు.

## నేను రాజీనామా చేస్తా

- 24 గంటలు సమయం ఇస్తున్న మీరు నిరూపించండి
- ఉద్యోగాలపై కాంగ్రెస్, బీజేపీలకు కేటీఆర్ సవాల్
- బీఆర్ఎస్ ఇచ్చిన ఉద్యోగాలను రేవంత్ ఖాతాలో వేసుకుంటున్నారు
- నోటిఫికేషన్లు, పరీక్షలు ఎప్పుడు అయ్యాయో చూడాలని చురకలు



**విశ్వంభర, హైదరాబాద్:** అటెండర్ గ్రూపు నుంచి గ్రూపు 1 ఆఫీసర్ వరకు ప్రభుత్వ ఉద్యోగాల్లో 95 శాతం స్థానిక అభ్యర్థులకు ఇచ్చే రాష్ట్రం భారతదేశంలో తెలంగాణ తప్ప మరేది లేదన్నారు. అలా ఉంటే కాంగ్రెస్, బీజేపీ నాయకులు రాష్ట్ర యువతకు చూపించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సవాల్ చేశారు. గడిచిన పదేళ్లలో ప్రభుత్వ, మిగతా2లో...

## విద్యా సంవత్సరం క్యాలెండర్ విడుదల

- ఏడాదిలో 229 రోజులు పని చేయనున్న స్కూళ్లు
- దసరాకు 13, సంక్రాంతికి ఆరు రోజులు సెలవులు
- సర్కార్ స్కూళ్లలో రోజూ 5 నిమిషాలు యోగా, మెడిటేషన్ క్లాసులు
- 2025 జనవరి 10 వరకు పదో తరగతి సిలబస్ పూర్తి
- ప్రకటించిన తెలంగాణ విద్యా శాఖ అధికారులు

2

# సీఎం రేవంత్ రెడ్డి తొలి అడుగు

## సీఎం హోదాలో తొలిసారి హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు రేవంత్

సీఎంకు స్వాగతం పలికిన డీజీపీ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

సైబర్ సెక్యూరిటీ, నార్కోటింగ్ వింగ్‌లపై సమీక్ష

తెలంగాణలో డ్రగ్స్ అనే మాట వినపడకూడదన్న ముఖ్యమంత్రి



2

# నటి హేమకు ఝలక్



**విశ్వంభర, హైదరాబాద్ :** బెంగళూరు రేవ్ పార్టీ కేసులో టాలీవుడ్ నటి హేమకు బెంగళూరు పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఈనెల 27వ తేదీన విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఆమె రక్త నమూనాలో డ్రగ్స్ తీసుకున్నట్లు తేలడంతో విచారించాలని పోలీసులు నిర్ణయించారు. మరోవైపు రేవ్ పార్టీ ఘటనపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతున్నా కొద్దీ సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. బెంగళూరు రేవ్ పార్టీలో డ్రగ్స్ దొరకడంతో సెక్స్ రాకెట్ కూడా నిర్వహించి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. సెక్స్ రాకెట్ కోణంలో పోలీసుల దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు రేవ్ పార్టీలో డ్రగ్స్, గంజాయి పట్టుబడటంతో పార్టీలో పాల్గొన్నవారి బ్లడ్ శాంపిల్‌స్‌ను పోలీసులు సేకరించారు. దాదాపు 103 మంది వద్ద నుంచి బ్లడ్ శాంపిల్స్ సేకరించగా.. వారిలో 86 మందికి డ్రగ్స్ తీసుకున్నట్లు తేలగా వారి 59 మంది పురుషులు, 27మంది యువతులు, మహిళలు ఉన్నారు. అందులో నటి హేమ ఉండటం గమనార్హం. తాను రేవ్ పార్టీలో లేనని బుకాయిస్తూ తొలుత హేమ ఓ వీడియోను విడుదల చేయగా బెంగళూరు పోలీసులు ఆమె ఫొటోను విడుదల చేసి క్లారిటీ ఇచ్చిన విషయం తెలిసిందే.




## విద్యా సంవత్సరం క్యాలెండర్ విడుదల

**విశ్వంభర హైదరాబాద్:** తెలంగాణలో 202425 విద్యాసంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను విద్యా శాఖ విడుదల చేసింది. అకడమిక్ క్యాలెండర్ ప్రకారం.. రానున్న విద్యా సంవత్సరంలో పాఠశాలలు మొత్తం 229 రోజులు పనిచేయనున్నాయి. జూన్ 12న స్కూళ్లు ప్రారంభం కానున్నాయి. ఈ ఏడాది దసరాకు అక్టోబర్ 13 నుంచి 25వ తేదీ వరకు అంటే 13 రోజులపాటు పండుగ సెలవులు ఉంటాయి. డిసెంబర్ 23 నుంచి 27 వరకు క్రిస్మస్ సెలవులు. అలాగే 2025 జనవరిలో సంక్రాంతి సెలవులు.. జనవరి 12 నుంచి 17వ తేదీ వరకు మొత్తం ఆరు రోజులు ఉంటాయని విద్యాశాఖ వెల్లడించింది. అదేవిధంగా 2025 జనవరి 10 వరకు పదో తరగతి సిలబస్‌ను పూర్తి చేయనున్నారు. తర్వాత రివిజన్ క్లాసులు ఉంటాయి. ఫిబ్రవరి 28, 2025 వరకు ఒకటో తరగతి నుంచి తొమ్మిదో తరగతి సిలబస్ పూర్తి చేస్తారు. ప్రతీ రోజూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఐదు నిమిషాల పాటు యోగా, మెడిటేషన్ క్లాసులు ఉండనున్నాయి. కాగా, పదో తరగతి బోర్డు పరీక్షలను 2025 మార్చి నెలలో నిర్వహించనున్నట్లు విద్యాశాఖ పరీక్షల షెడ్యూల్‌లో పేర్కొంది. అయితే, వచ్చే ఏడాది ఏప్రిల్ 24 చివరి వర్కింగ్ డే. ఇక, 2025 ఏప్రిల్ 24 నుంచి 2025 జూన్ 11 వరకు అంటే 49 రోజులు వేసవి సెలవులు ఉంటాయి.


# రేవంత్ ముద్ర

(మొదటిపేజీ తరువాయి)

తెలంగాణలో జిల్లాల సంఖ్య పెంచడం వల్ల పాలన సులభతరం అయిందని, చాలా చోట్ల జిల్లా కేంద్రాలు, కలెక్టరేట్లు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని అంటున్నారు బీఆర్ఎస్ నేతలు. జిల్లాలను కుదిస్తే వ్యవస్థలన్నీ తిరిగి అస్తవ్యస్తమవుతాయని చెబుతున్నారు. కానీ రేవంత్ మాత్రం జిల్లాల సంఖ్య తగ్గించే విషయంలో ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. జిల్లాల పునర్ వ్యవస్థీకరణ నిర్ణయం సరిగ్గా లేదని అస్తవ్యస్తంగా జరిగిందనేది సీఎం రేవంత్ అభిప్రాయం. కొన్ని నియోజకవర్గాలు రెండు జిల్లాల్లో విస్తరించి ఉన్నాయని, అలాంటి చోట్ల సమస్యలు తలెత్తుతున్నాయని చెబుతున్నారు. అందుకే తెలంగాణలో 17 జిల్లాలు ఉండాలని సీఎం భావిస్తున్నారు.

**సంక్షేమ పథకాలపేర్లలో మార్పులు !**

జూన్ 2వ తేదీ. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం. ఈ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సమాయత్తమైంది. అందులోభాగంగా ఆ రోజు పలు కీలక నిర్ణయాలను సర్కార్ ప్రకటించనుందని తెలుస్తుంది. రాష్ట్ర అధికార గీతంగా జయ జయ హే తెలంగాణ పాటను ప్రభుత్వం విడుదల చేయనుంది. ఇక..తెలంగాణ తల్లి విగ్రహ రూపు రేఖలు మార్చడంతోపాటు, సంక్షేమ పథకాల పేర్లు కూడా దాదాపుగా మార్పు దిశగా కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. గత ప్రభుత్వంలో 'మన ఊరు మన బడి' స్కీమ్ ఉండగా దాని స్థానంలో 'అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు' అనే కొత్త వ్యవస్థకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రైతుబంధు స్కీమ్ రైతు భరోసాగా, 'ఆసరా' స్కీమ్ చేయూతగా మారిపోతున్నాయి



## ఆరో దశ లోక్‌సభ ఎన్నికల పోలింగ్ సమాప్తం

**విశ్వంభర, ఢిల్లీ :** దేశంలో ఈసారి సార్వత్రిక ఎన్నికలను ఏడు దశల్లో నిర్వహిస్తుండగా, శనివారం ఆరో దశ పోలింగ్ చేపట్టారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఓటింగ్ ప్రక్రియ సాయంత్రం 6 గంటలకు ముగిసింది. 6 గంటల సమయానికి క్యూలైన్లలో ఉన్నవారికి ఓటు వేసే అవకాశం కల్పిస్తున్నారు. కాగా, ఇవాళ ఆరో దశలో 6 రాష్ట్రాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాల్లో పోలింగ్ జరిగింది. 58 లోక్ సభ స్థానాల్లో 889 మంది అభ్యర్థుల భవితవ్యం ఈవీఎంలలో నిక్షిప్తమైంది. ఉత్తరప్రదేశ్ లో 14, హర్యానాలో 10, బీహార్ లో 8, పశ్చిమ బెంగాల్ లో 8, ఢిల్లీలో 7, ఒడిశాలో 6, ఝార్ఖండ్ లో 4, జమ్మూ కశ్మీర్ లో 1 లోక్ సభ స్థానాలకు నేడు ఆరో విడతలో పోలింగ్ చేపట్టారు. సాయంత్రం 5 గంటల సమయానికి 57.7 శాతం పోలింగ్ నమోదైనట్టు ఎన్నికల సంఘం వెల్లడించింది. అత్యధికంగా బెంగాల్ లో 77.99 శాతం ఓటింగ్ నమోదు కాగా, ఢిల్లీలో 53.73 శాతం ఓటింగ్ నమోదైంది.

# దొంగలకు సద్దులు మోస్తుండ్రు..



**విశ్వంభర, నల్లగొండ బ్యూరో:**

అది సూర్యాపేట జిల్లా.. తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడా లేని ప్రత్యేకత ఆ జిల్లాది. ఆసియాలోనే అత్యధికంగా రైసు మిల్లులు ఉన్న ప్రాంతమైన మిర్యాలగూడ తర్వాతి స్థానం ఈ జిల్లాలోని కోదాడ, హుజూర్‌నగర్, సూర్యాపేట నియోజకవర్గాలదే. నిజానికి ఈ స్థాయిలో రైసు మిల్లులు ఉంటే.. రైతాంగం తమ వరి పంటను అమ్ముకునేందుకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవ్వవు. కానీ సూర్యాపేట జిల్లాలో పరిస్థితి అందుకు భిన్నం. క్షేత్రస్థాయిలో రైతాంగం నుంచి ధాన్యం కొనుగోలు చేయకుండానే నకిలీ తక్‌పట్టీలు సృష్టించి రూ.కోట్లు కొల్లగొట్టడం జిల్లాలోని కొంతమంది మిల్లర్లకు అలవాటు. దీనికి రాజకీయ నేతల అండదండలు పుష్కలం. సూర్యాపేట జిల్లాలోని ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ఏటా పెద్దఎత్తున అక్రమాలు వెలుగులోకి వస్తున్నా.. అక్కడి అధికారులకేం పట్టదు. అయితే ఇదంతా పక్కనపెడితే.. తాజాగా అధికారులు మరో కొత్త తరహా దందాకు తెరలేపారనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఇంతకీ ధాన్యం కొనుగోళ్లలో ఆ నయా దందా ఏంటో చూద్దాం..

**సూర్యాపేట జిల్లాలో ఇదీ పరిస్థితి..**

సూర్యాపేట జిల్లాలో ఐకేపీ, పీఏసీఎస్ కేంద్రాల ద్వారా మిల్లులకు అలాట్ చేయడంలో భారీ అవకతవకలు జరుగుతున్నాయనే ఆరోపణలు మొదట్నుంచీ విన్పిస్తున్నాయి. ఇదే సమయంలో మిల్లర్లు ప్రభుత్వానికి సీఎంఆర్ అప్పగించకుండా కొత్త దందాకు తెరలేపిన ఉదంతాలు లేకపోలేదు. ఫలితంగా మిల్లర్లు సీఎంఆర్ కింద భారీగా ప్రభుత్వానికి బకాయి పడ్డారు. అయితే దీన్ని నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కనీసం 50 శాతం సీఎంఆర్ చెల్లించిన మిల్లులకే ఈసారి ధాన్యం అలాట్ చేయాలని సూచించింది. కానీ సూర్యాపేట జిల్లా అధికారులు మాత్రం నిబంధనలను పక్కకు పెట్టి 25 శాతం సీఎంఆర్ చెల్లించని మిల్లర్లకు సైతం కొత్తగా ధాన్యం అలాట్ చేశారంటే.. పరిస్థితిని అర్థం చేసుకోవొచ్చు. దీనికి ప్రధాన కారణం అధికారులు మామూళ్ల మత్తుకు అలవాటు పడడం ఒక ఎత్తయితే.. ప్రజాప్రతినిధుల నుంచి రాజకీయ ఒత్తిళ్లు మరో కారణంగా చెప్పొచ్చు.

**కొన్ని మిల్లుల లెక్కలు తేల్చిన అధికారులు..**

తిరుమలగిరిలో సంతోషిమాత, రఘురామ, బాలాజీ రైస్ మిల్, శ్రీ వెంకటేశ్వర రైస్ మిల్‌లతో పాటు ఫణిగిరి వద్ద సంతోషి రైస్ మిల్, హర్షిత రైస్ మిల్ ఉన్నట్లు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి సోమ నర్సయ్య అధికారులతో అగ్రిమెంట్ చేసుకొని ధాన్యం కేటాయింపులు చేయించుకున్నట్లు తెలిసింది. 2022 - 23 యాసంగి, 2023- 24 వానాకాలం సీజన్లలో ఈ మిల్లులకు ధాన్యాన్ని అప్పటి ప్రభుత్వం కేటాయించగా సకాలంలో సీఎంఆర్ అందించలేదు. పలుమార్లు గడువు పెంచినా అప్పటి బీఆర్ఎస్‌కు చెందిన నియోజకవర్గ ప్రజాప్రతినిధి అండతో లేని ధాన్యం ఉన్నట్లు అధికారులను పక్కదోవ పట్టించారన్న ఆరోపణలున్నాయి. ఎంతకూ కస్టమ్ మిల్లింగ్ రైస్ రాకపోవడంతో అధికారులు మిల్లును తనిఖీ చేశారు. వీటిలో ఫణిగిరి వద్ద సంతోషి రైస్ మిల్, హర్షిత రైస్ మిల్ లేకుండా కూడా ధాన్యం కేటాయింపులు చేసినట్లు ఈ తనిఖీల్లో తేల్చినట్లు తెలిసింది.

## బహిరంగ మార్కెట్‌లో అమ్ముకుంటుర్రు..

రైతుల నుంచి ఐకేపీ, పీఏసీఎస్‌ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యాన్ని కస్టమ్ మిల్లింగ్ రైస్(సీఎంఆర్)గా మార్చి ఇచ్చేందుకు జిల్లాలోని రైసు మిల్లులకు కేటాయిస్తారు. అయితే ఈ సీఎంఆర్ ప్రక్రియ అనేది అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. కొంతమంది మిల్లర్లు అనుకున్న సమయానికే సీఎంఆర్ ఇస్తున్నా.. మరికొంతమంది మాత్రం ధాన్యం బియ్యంగా మార్చి ప్రభుత్వానికి ఇవ్వకుండానే బహిరంగ మార్కెట్ లో విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. 202021 యాసంగి సీజనుకు సంబంధించిన సీఎంఆర్ ఇప్పటివరకు 50 శాతం ఇవ్వని మిల్లులు ఒక్క సూర్యాపేట జిల్లాలోనే దాదాపు 10 వరకు ఉన్నాయంటే అర్థం చేసుకోవచ్చు. 50 నుంచి 60 శాతం చెల్లించినవి మరో 10 వరకు ఉంటాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సీఎంఆర్ చెల్లించకున్నా.. ధాన్యం కేటాయించిన తీరుపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేనిపక్షంలో సీఎంఆర్‌ను స్వాహా చేసేందుకు మిల్లర్లకు దొంగల చేతికి తాళాలు ఇచ్చిన చందంగా మారుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

## ఒక్క సూర్యాపేట జిల్లాలోనే రూ.220 కోట్ల ధాన్యం..

సీఎంఆర్ ధాన్యం విషయంలో తవ్వినకొద్దీ అవినీతి అక్రమాలు బయటపడుతున్నాయి. సీఎంఆర్ కింద ఇచ్చిన ధాన్యాన్ని మిల్లర్లు అమ్ముకున్నట్లు ఆరోపణలున్నాయి. గత ప్రభుత్వ హయాంలో ప్రజాప్రతినిధుల అండతో మిల్లర్లు అవినీతికి పాల్పడినట్లు తెలుస్తోంది. సీఎంఆర్ కింద ఇచ్చిన ధాన్యాన్ని మిల్లర్లు చివరికి మిల్లు లేకపోయినా ధాన్యం కేటాయించడం గమనార్హం. ఇలా కేటాయింపులు జరిపిన మిల్లులకు సంబంధించిన ధాన్యాన్ని బహిరంగ మార్కెట్లో విక్రయించి తలాకొంత బుక్కేసినట్లు సమాచారం. జిల్లా వ్యాప్తంగా గత నెలలో పలు మిల్లుల్లో తనిఖీలు నిర్వహించగా రూ.220కోట్ల విలువైన 10లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాయం అయినట్లు తేలినట్లు తెలిసింది. సూర్యాపేట జిల్లాలోని తిరుమలగిరి, నాగారం, కోదాడ, చివ్వెంలలోని మిల్లుల్లో టాస్క్‌ఫోర్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. సీఎంఆర్ కింద కేటాయించిన ధాన్యం ప్రస్తుతం మిల్లుల్లో ఉన్న నిల్వల్లో తేడాలను గుర్తించారు. ఆయా మిల్లుల్లో ప్రస్తుతం మార్కెట్ విలువ ప్రకారం రూ.220కోట్లు విలువ చేసే 10లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాయమైనట్లు గుర్తించినట్లు తెలిసింది. అలాగే జిల్లా వ్యాప్తంగా అన్ని మిల్లుల్లో దాదాపు రూ.500కోట్ల సీఎంఆర్ ధాన్యం పక్కదారి పట్టినట్లు అధికారుల అంచనావేస్తున్నట్లు సమాచారం.

# సీఎం రేవంత్ రెడ్డి తొలి అడుగు



**విశ్వంభర, బంజారాహిల్స్:** తెలంగాణలో డ్రగ్స్ అనే మాట వినపడకూడదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌కు సీఎం రేవంత్ రెడ్డి వెళ్లారు. అక్కడకు చేరుకున్న సీఎంకు సీఎస్ శాంతికుమారి, డీజీపీ రవిగుప్తా, ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. అనంతరం సైబర్ సెక్యూరిటీ వింగ్, డ్రగ్స్ కంట్రోల్ వింగ్ సెంటర్లను సీఎం పరిశీలించారు. ఆ తర్వాత డ్రగ్స్ నిర్మూలనకు తీసుకోవాల్సిన అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా డ్రగ్స్ నిర్మూలనకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమీక్షకు నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య హాజరయ్యారు. అలాగే జీహెచ్ఎంసీ కమిషనర్, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సమీక్షకు హాజరు అయ్యారు.

# బీజేపీకి మత రాజకీయాలే ఎజెండా



**విశ్వంభర, ధరంకోట్ :** హిందూ, ముస్లిం పేరిట మత రాజకీయాలు చేయడం తప్ప బీజేపీకి మరో ఎజెండా లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆరోపించారు. శనివారం పంజాబ్ రాష్ట్రంలోని ఫరీద్ కోట్ లోక్ సభ నియోజకవర్గం పరిధిలోని మొగ, ధరంకోట్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పలు సమావేశాల్లో పాల్గొని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజాస్వామ్యాన్ని, దేశ రాజ్యాంగాన్ని కాపాడేందుకే ఇండియా కూటమి ఏర్పడింది దానికి అనుగుణంగానే పోరాడుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వివరించారు. దేశంలో కొద్దిమంది తన మిత్రులు మాత్రమే ధనికులుగా మిగిలిన వాళ్లంతా పేదవారిగా మిగిలిపోవాలని ప్రధాని మోడీ కోరుకుంటున్నారని ఆరోపించారు. బీజేపీ మరోసారి గెలిస్తే రాజ్యాంగం అంతమవుతుంది, అప్పుడు దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలు ఉండవు, ద్రవ్యోల్బణం, ధరలు పెరుగుతాయి రిజర్వేషన్లు రద్దు చేస్తారని తెలిపారు. ఈసారి లోక్ సభ ఎన్నికల్లో ఇండియా కూటమి ముందంజలో ఉందని అన్నారు. గత పది ఏళ్లలో మోడీ ఎన్నో హామీలు ఇచ్చారు కానీ వాటిని నెరవేర్చలేదు. అందుకే ఈసారి ప్రజలు ఇండియా కూటమికి మద్దతుగా నిలిచారని తెలిపారు. మోడీ పెద్ద అబద్దాలకోరని విమర్శించారు. ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని, ప్రతి ఒక్కరి అకౌంట్లోరూ. 15 లక్షలు జమ చేస్తానని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని అబద్ధాలు చెప్పారని దుయ్యబట్టారు.

## పౌర సరఫరాల శాఖలో అతిపెద్ద స్కామ్



**విశ్వంభర, నల్లగొండ బ్యూరో:** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ నేత, కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ తీవ్ర విమర్శలు చేశారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం నల్లగొండ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడ బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ కంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ అక్రమాలకు పాల్పడుతోందని అన్నారు. వేల కోట్లు దోచుకొని ఢిల్లీకి పంపుతున్నారని ఆరోపించారు. పౌర సరఫరాల శాఖలో అతిపెద్ద స్కామ్ జరిగిందని తెలిపారు. రైస్ మిల్లర్లతో నాయకులు కుమ్మక్కు అయ్యారని విమర్శించారు. రైస్ మిల్లర్ల నుంచి ఏ నాయకుడికి ఎంత ముట్టిందో విచారణ జరుపాలని డిమాండ్ చేశారు. పౌర సరఫరాల శాఖ నష్టాల్లో ఎందుకు ఉందో కూడా చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో కాళేశ్వరం తర్వాత అతిపెద్ద స్కాం పౌరసరఫరాల శాఖలో జరిగిందని ఆరోపించారు. కృష్ణా జలాల విషయంలో నల్గొండ జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. 590 టీఎంసీల నీరు రావాల్సి ఉంటే... కేసీఆర్ 290 టీఎంసీలకే అంగీకరించారని మండిపడ్డారు. బీఆర్ఎస్ అక్రమాలకు పాల్పడినట్లే కాంగ్రెస్ కూడా అవినీతికి పాల్పడుతోందని ఆరోపించారు. ముందు ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. ఇంత వరకు ఒక్కరైతు ఖాతాలో కూడా రూ.500 బోనస్ పడలేదని చెప్పారు.

# నేను రాజీనామా చేస్తా

(మొదటిపేజీ తరువాయి)

ప్రైవేట్ సెక్టార్లలో తెలంగాణ కంటే ఎక్కువ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిన ఇతర రాష్ట్రం ఉంటే కాంగ్రెస్, బీజేపీ నాయకులు చూపించాలని లెక్కలతో సహా నిరూపిస్తే.. రేపటి (ఆదివారం)వరకు తాను ఎమ్మెల్యే పదవీకి రాజీనామా చేసి వెళ్లిపోతాయని ఇది కాంగ్రెస్, బీజేపీలకు ఆఫర్ అన్నారు. తాజాగా ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ 32వేల ఉద్యోగాలు ఇచ్చానని రేవంత్ రెడ్డి అబద్దాలు చెబుతున్నారు. రేవంత్ రెడ్డి చెప్పిన వాటికి పరీక్షలు ఎప్పుడూ జరిగాయి.. ఎప్పుడు నోటిఫికేషన్ వచ్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలోనే నోటిఫికేషన్ వచ్చిందని వెల్లడించారు. ఏప్రిల్ 2023లో గురుకులాల నోటిఫికేషన్, అలాగే పోలీస్ శాఖలో 2022లో బీఆర్ఎస్ నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. బీఆర్ఎస్ ఇచ్చిన నోటిఫికేషన్లకు ఈయన జాబ్ లు ఇచ్చామని చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు కేటీఆర్ మండిపడ్డారు.



## ముగిసిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారం

**విశ్వంభర, హైదరాబాద్ :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారం ముగిసింది. దీంతో 48 గంటల పాటు సైలెన్స్ పిరియడ్ ఉండనుంది. సోమవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్ జరగనుంది. 605 పోలింగ్ బూత్‌లలో ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. మొత్తం 4,63,839 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారు. ఈ ఉప ఎన్నికల్లో 52 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఈ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గం వరంగల్, ఖమ్మం, నల్గొండ మూడు ఉమ్మడి జిల్లాల పరిధి 34 అసెంబ్లీ నియోజక వర్గాలలో విస్తరించి ఉంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో అత్యధికంగా 1,73,406 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారు. ఆ తర్వాత ఉమ్మడి నల్గొండ జిల్లాలో 1,66,448 మంది, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 1,23,985 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థుల మధ్యే పోటీ ఎక్కువగా ఉంది. పట్టభద్రులను ఆకట్టుకునేందుకు ఆయా పార్టీలు ఎన్నో వ్యూహాలు అమలు చేశాయి. ఆయా పార్టీల కీలక నేతలు అభ్యర్థుల తరుపున ప్రచారం నిర్వహించారు. బీజేపీ అభ్యర్థి ప్రేమెందర్ రెడ్డికి మద్దతుగా కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్ తో పాటు పలువురు బీజేపీ నేతలు ప్రచారంలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి ప్రచారంలో కేటీఆర్, హరీశ్ రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు, పలువురు కీలక నేతలు పాల్గొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి చింతపండు నవీన్ (తీన్మార్ మల్లన్న)కు మద్దతుగా స్థానిక మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రచారం చేశారు.

# మార్పు కోసం కాంగ్రెస్‌ను గెలిపించాలి



(మొదటిపేజీ తరువాయి)

ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్, మల్లు రవి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, బొంతు రామ్మోహన్, తదితరులు హాజరయ్యారు. నల్గొండఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక, చివరి రోజు ప్రచార సరళిపై నేతలు చర్చించారు. ఈ సందర్భంగా టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతుగా నిలిచామని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ తమ మద్దతు కాంగ్రెస్ పార్టీకే ఉంటుందని ఇప్పటికే స్పష్టం చేశామని, మార్పు కోసం అందరం కలిసి కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. ప్రజాస్వామ్య పాలనను బలోపేతం చేసేందుకు హస్తం పార్టీని గెలిపించాలని కోరుతున్నామని, ప్రజా సంక్షేమం వర్ధిల్లాలంటే తీన్మార్ మల్లన్నను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యం బతకాలంటే తీన్మార్ మల్లన్న గెలవాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించేందుకు సీపీఐ నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పొత్తులో భాగంగా సీపీఐ కాంగ్రెస్‌కు పూర్తి మద్దతు తెలిపామని, మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.



# అర్ధరాత్రి హైవేపై కార్లు, కర్రలతో గ్యాంగ్ వార్

**విశ్వంభర, బెంగళూరు :** కర్ణాటకలో కొందరు యువకులు రాత్రివేళ రోడ్డుపై హల్‌చల్ చేశారు. కార్లతో పరస్పరం ఢీకొట్టుకున్నారు. కర్రలతో దాడులు చేసుకున్నారు. మే 18న ఉడిపి ప్రాంతంలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు తాజాగా సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఉడిపి మణిపాల్ హైవేపై ఈ ఘటన జరిగింది. రెండు కార్లలో వచ్చిన ఆరుగురు యువకులు వీరంగం సృష్టించారు. మొదట ఓ కారు వేగంగా వెనక్కి వచ్చి మరో వాహనాన్ని ఢీకొట్టింది. అందులో నుంచి యువకులు దిగి కర్రలతో కొట్టుకున్నారు. ఈ క్రమంలోనే కర్ర పట్టుకున్న ఓ యువకుడిని మరో గ్రూప్‌నకు చెందిన కారు ఢీకొట్టడంతో కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. కర్ణాటకకు చెందిన ఓ డాక్టర్ సమీపంలోని అపార్ట్‌మెంట్ నుంచి ఈ ఘటనను వీడియోలో రికార్డ్ చేసి తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేస్తూ నిందితులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాడు. ఈ వీడియో కాస్త వైరల్ కావడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఘనంగా అన్నమయ్య జయంతి



**విశ్వంభర, మెట్పల్లి మే 25:** పద కవిత పితామహుడు శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల 616వ జయంతి ఉత్సవాలను జగిత్యాల జిల్లా, కోరుట్ల నియోజకవర్గం మెట్పల్లి పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర ఆలయంలో సప్త స్వర కల్చరల్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన బొజ్జ రేవతి అన్నమయ్య కీర్తనలను ఆలపించారు. నిర్వాహకుడు పరంకుశం నరసయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ వేంకటేశ్వర స్వామిపై భక్తితో అన్నమయ్య 32000 పైగా కీర్తనలను రచించారని, వాటిలో 12,000 కీర్తనలు అందుబాటులో ఉన్నయన్నారు. 2011 నుంచి మెట్పల్లి పట్టణంలో ప్రతీ సంవత్సరం అన్నమాచార్య జయంతి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మున్ముందు అన్నమాచార్యుల కీర్తన లను దశదిశలా వ్యాపింపజేయాలని పిలుపునిచ్చారు. కుల మతాలకతీతంగా అన్నమాచార్యుల జయంతి ఉత్సవాలను జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండీ సాబిర్ హుస్సేన్, షికారి రాము రక్షిత్, మట్టెల గంగాధర్, సంజీవ్, రంగు శ్రీనివాస్, మట్టెల రాధిక, ఎలిగేటి జ్యోతి, మారుతి, ఏఆర్ రెహమాన్, మురళి, రామానుజన్ తదితరులు పాల్గొన్నారు.

# జీవన్ రెడ్డి షాపింగ్ మాల్ రీఓపెన్




**విశ్వంభర, నిజామాబాద్ మే 25 :** ఆర్మూర్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి చెందిన షాపింగ్ మాల్, మల్టీప్లెక్స్ మళ్లీ తెరుచుకుంది. బస్టాండ్ సమీపంలో ఆర్టీసీ లీజుకు ఇచ్చిన స్థలంలో మాల్ నిర్మించిన జీవన్ రెడ్డి తమకు బకాయిలు చెల్లించలేదంటూ ఆర్టీసీ ఇటీవల దాన్ని మూసేయగా మాజీ ఎమ్మెల్యే కోర్టుకెక్కారు. దీంతో మాల్ లోని సబ్ లీజుదారుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని దాన్ని తిరిగి తెరవాలని హైకోర్టు గురువారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ 'ఎక్స్' వేదికగా శుక్రవారం ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. తమ సంస్థకు పెండింగ్‌లో ఉన్న రూ.2.51 కోట్ల అద్దె బకాయిలను వారం రోజుల్లోగా చెల్లించాలని మాల్ యాజమాన్య సంస్థ విష్ణుజిత్ ఇన్ ఫ్రా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌ను హైకోర్టు ఆదేశించిందని చెప్పారు. గడువులోగా బకాయిలు చెల్లించకపోతే నోటీసు ఇవ్వకుండానే మాల్ ను తిరిగి స్వాధీనం చేసుకోవచ్చని హైకోర్టు ఉత్తర్వుల్లో స్పష్టం చేసిందని పేర్కొన్నారు.

# టీపీసీసీ లీగల్ సెల్ కన్వీనర్ గా రాము



**విశ్వంభర, అంబర్ పేట మే 25:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ)లీగల్ సెల్ కన్వీనర్ గా హైకోర్టు న్యాయవాది ఎం.రాము నియమితులయ్యారు. శనివారం ఈ మేరకు టీపీసీసీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఆయనకు నియామక పత్రం అందజేశారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు సీహెచ్.బాల్ రాజ్, బొల్లు కిషన్, కార్యదర్శి కోట్ల శ్రీనివాస్ తదితరులు రామును ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే, టీపీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్, టీపీసీసీ లీగల్ సెల్ చైర్మన్ అశోక్ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ లీగల్ సెల్ పటిష్ఠానికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు.

# బారికేడ్లు ఏర్పాటుకు వినతి

**విశ్వంభర, ఆమనగల్లు మే 25:** తలకొండపల్లి మండల కేంద్రంలో రోడ్డు విస్తరణలో పనుల్లో జాప్యం వల్ల వాహనదారులు, ప్రయాణికులు ప్రమాదలకు గురవుతున్నారని, ప్రమాదలను నివారించేందుకు పలు చోట్ల బారికేడ్లు ఏర్పాటు చేయాలని బీజేపీ కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్ శనివారం ఎంపీడీఓ శ్రీకాంత్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పద్మ అనిల్ మాట్లాడుతూ.. రోడ్డు విస్తరణ పనుల్లో జాప్యం వల్ల పలువురు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోగా, కొందరు గాయాలపాలయ్యారని వాపోయారు. ఇలాంటి సంఘటనలు పునరావుతాం కాకూడని, ప్రమాదాల నివారణకు తగు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ విన్నవించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, కుమార్ గౌడ్, పద్మ గణేష్, శ్రీనివాస్, దయాకర్, పెరుమాళ్ళ గణేష్ పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తే రాజకీయ సన్యాసం చేస్తా

## ఈటల రాజేందర్



**విశ్వంభర,కొత్తగూడెం:** వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ కొత్తగూడెం క్లబ్ లో బిజెపి జాతీయ నాయకులు ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ఫ్లయింగ్ స్కాడ్ పేరుతో బిజెపి పార్టీని ఇబ్బందులకు గురిచేయాలని చూసారని, ఎన్నికల స్క్వాడ్ అధికార పార్టీ అక్రమాలు, మద్యం, డబ్బు నిలువరిస్తే బిజెపి పార్టీ అభ్యర్థి కచ్చితంగా గెలుస్తారని అన్నారు. లక్ష కోట్ల యజమాని అయిన గుడిసెల్లో ఉన్న వారికైనా ఒకటే ఆయుధం ఓటు అని ఆ ఓటు సరైన అభ్యర్థికి వేస్తే రాష్ట్రం దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. అధికార దర్పం ప్రదర్శించిన కేసీఆర్ ను ప్రజలు ఇంటికి పంపారని, ప్రస్తుతం ఉన్న ముఖ్యమంత్రి కి ఆరు నెలలకే అహంకారం నెత్తికెక్కిందని విమర్శించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా చైతన్యవంతమైన జిల్లా అని తెలంగాణ ఉద్యమంలో పోరాటం మొదలుపెట్టి తూటా దెబ్బలు తిన్నది ఈ జిల్లా ప్రజలే అని గుర్తు చేశారు. సమాజం పట్ల పూర్తి అవగాహన కలిగిన పట్టభద్రులు మంచి చేసేదెవరో చెడు చేసేది ఎవరో ఆలోచించి ఓటు వేయాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అధికార పార్టీ ఎమ్మెల్సీఅభ్యర్థి ప్రశ్నించే గొంతుక అంటుండు. గెలిస్తే అధికార పార్టీ ని ప్రశ్నించగలుగుతాడా అని సూటి ప్రశ్నలు అందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్ జుట్టులో నుంచి పుట్టాడా అని గడిచిన ఆరు నెలల్లో ఏ ఒక్క ప్రభుత్వ ఉద్యోగమైన ఇచ్చాడా అని అన్నారు. హైదరాబాద్ లో ఉన్న భూములు అమ్మినా గత ప్రభుత్వంలో హామీలు హామీలు కాలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అన్ని అమలు చేస్తే తను రాజకీయ సన్యాసం చేస్తానని సవాల్ విసిరారు. తెలంగాణ రాష్ట్రంలో అర్ధరాత్రి మద్యం దొరుకుతుంది గాని అత్యవసర సేవలైన మందులు దొరకవని, ఒకవైపు తాగిపించి మరోవైపు కేసులు పెట్టి ప్రజలను పలు పెట్టిన ఘనత గత ప్రస్తుత ప్రభుత్వాల దేనని అన్నారు. నేను నెంబర్ వన్ అని చెప్పుకునే ముఖ్యమంత్రి కేసీఆర్ 1వ తారీఖు లోపు జీతాలు ఇవ్వలేక పోయారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలేకపోయారని ఎద్దేవ చేశారు. స్వేచ్ఛా భారత్ తెచ్చి 12వేల కోట్ల టాయిలెట్ కట్టించిన ఘనత భారతీయ జనతా పార్టీకె చెందుతుందని అన్నారు. ఫోన్ పే, గూగుల్ పే తెచ్చి డిజిటలైజ్ చేసింది నరేంద్రమోడీ కాదా... 10 సంవత్సరాల పరిపాలన లో కొన్ని వేల కిలోమీటర్లు నేషనల్ హైవే నిర్మించింది బిజెపి పార్టీ అని అన్నారు. గడిచిన ప్రభుత్వాలు ప్రస్తుత ప్రభుత్వాలు నీటి మీద రాతలులాగా హామీలు ఇస్తూ హామీలను అమలుపరచడంలో విఫలమయ్యారని,అందుకే పట్టభద్రులు ఆలోచించి బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి మహేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించ వలసినదిగా కోరారు.

# ఛత్తీస్‌గఢ్‌లో లొంగిపోయిన 33 మంది మావోయిస్టులు

**విశ్వంభర, బీజాపూర్:** లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్న వేళ పోలీసులు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో జల్లెడ పడుతున్నారు. ఈ క్రమంలో ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో 33 మంది మావోయిస్టులు లొంగిపోయారు. ఈ విషయాన్ని బీజాపూర్ ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్ వెల్లడించారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు కీలక నేతలు ఉన్నట్లు పేర్కొన్నారు. అలాగే వీళ్లపై రూ.5 లక్షల రివార్డ్ ఉందని తెలిపారు. అయితే, ఇటీవల వరుసగా పోలీసులు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇరువర్గాల మధ్య వరుసగా ఎన్‌కౌంటర్లు జరిగాయి. ఈ ఎదురుకాల్పుల్లో దాదాపు 50 మందికి పైగా మావోయిస్టులు మృతి చెందారు. మరికొందరు పోలీసులకు లొంగిపోయారు.



# ఈవీఎంలకు బీజేపీ ట్యాగ్‌పై స్పందించిన ఈసీ



**విశ్వంభర, కోల్ కత్తా:** ఆరో దశ లోక్ సభ ఎన్నికలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ ఈవీఎంలను ట్యాంపరింగ్ చేసిందని అధికార తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) ఆరోపించింది. ఈ మేరకు బంకురాలోని రఘునాథ్ పూర్‌లో ఓ ఐదు ఈవీలం బాక్సులకు బీజేపీ ట్యాగ్‌లు ఉన్న ఫొటోలను తన ఎక్స్ ఖాతాలో షేర్ చేసింది. ఈసీ వెంటనే దీనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. బీజేపీ టాంపరింగ్‌కు పాల్పడిందని తెలిపింది. అయితే ఈ ఆరోపణలపై ఈసీ స్పందించింది. టీఎంసీ ఆరోపణలను కొట్టిపారేసింది. ఈవీఎంలను పోలింగ్ కేంద్రాలకు తీసుకొచ్చే ముందు ఆయా పార్టీల అభ్యర్థులు, వారి తరఫున ఏజెంట్లు సంతకం చేశారని పేర్కొంది. కానీ ఆ టైంలో బీజేపీ అభ్యర్థికి సంబంధించిన ప్రతినిధి మాత్రమే ఉన్నారు కాబట్టి, ఆయన సంతకం తీసుకున్నామని స్పష్టం చేసింది. అయితే పోలింగ్ ప్రారంభమయ్యాక అక్కడ 56, 58, 60, 61, 62 పోలింగ్ స్టేషన్లలో అన్ని పార్టీల ఏజెంట్ల సంతకాలను సేకరించినట్టు తెలిపింది. ఎన్నికల ప్రక్రియ పూర్తి సీసీ కెమెరాల నిఘాలో జరుగుతుందని వెల్లడించింది. ఎన్నికల నిబంధనలన్నీ తప్పకుండా అమలవుతాయని పేర్కొంది. కాగా, ఆరో దశ ఎన్నికల్లో భాగంగా పశ్చిమ బెంగాల్‌లో ఎనిమిది లోక్ సభ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి.

# రూ. 2 కోట్లతో ఉడాయించిన పూజారి




**విశ్వంభర, వేములవాడ:** అధిక వడ్డీల పేరుతో డబ్బు వసూలు చేసి రూ.2 కోట్లతో ఉడాయించిన ఘటన వేములవాడలో వెలుగుచూసింది. ఈ ఘరాన మోసానికి పాల్పడింది వేములవాడలో జ్యోతిష్యం చెప్పే ఓ పూజారి కావడం మరో విశేషం. జ్యోతిష్యం కోసం తన దగ్గరకు వచ్చిన అమాయక ప్రజల నమ్మకాన్ని పెట్టుబడిగా పెట్టించి నమ్మించి మోసం చేశాడు. ఇందుకు సంబంధిందిన వివరాలను బాధితులు, స్థానికులు వెల్లడించారు. గత కొంతకాలం వేములవాడలోని అంబాబాయ్ ఆలయంలో మహేష్ అనే వ్యక్తి పూజారిగా పనిచేస్తున్నాడు. ఆలయంలో పూజలతో పాటుగా, జ్యోతిష్యం, వశీకరణ పూజలు చేస్తూ ప్రజలకి దగ్గర అయ్యాడు. తాను చెప్పినట్లు చేసి పూజలు చేస్తే కోరుకున్నది జరుగుతుందని భక్తులను నమ్మించాడు. మహేష్‌దగ్గరకు వచ్చే భక్తుల సంఖ్య క్రమంగా పెరగడంతో వారికి అధిక వడ్డీ ఆశ చూపాడు. తాను చెప్పిన దగ్గర పెట్టుబడి పెడితే అధిక వడ్డీలు వస్తాయని భక్తులను నమ్మిస్తూ వచ్చాడు. మొదట చెప్పినట్టుగానే అధిక వడ్డీలు ఇచ్చాడు. దీంతో పెట్టుబడి పెట్టిన వాళ్లు భారీగా పెరిగారు. అందరికి డిపాజిట్ కాలం ముగిసే వారికి డబ్బులు చెల్లించి మళ్లీ అధిక వడ్డీ ఆశ చూపాడు. దీంతో.. ఈ సారి మరింతమంది పెద్ద మొత్తంలో డిపాజిట్ చేశారు. దీంతో... 2 కోట్ల రూపాయలు ఆయన చేతికి చిక్కింది. పెద్ద మొత్తంలో డబ్బు కనిపించే సరికి పెట్టె బేడా సర్దుకొని ఉడాయించాడు. కొద్ది రోజులుగా జ్యోతిష్యాయం మూసి ఫోన్ స్విచ్ఛాఫ్ చేశాడు. దీంతో బాధితులు లబోదిబో అంటున్నారు. బాధితులంతా కలిసి వేములవాడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# తారక్‌కు టీడీపీతో సంబంధం లేదు: బుద్దా వెంకన్న



**విశ్వంభర, విజయవాడ:** పోలింగ్ పూర్తి అయినా ఏపీ రాజకీయాలు కాక మీదే ఉన్నాయి. ఏ పార్టీ గెలుస్తుందనే ఉత్కంఠ ప్రతీ ఒకరిలో నెలకొంది. ఎవరికి వారు గెలుపు పై ధీమా వ్యక్తం చేసినా.. లోలోపల ఆందోళన కనిపిస్తోంది. అన్ని పార్టీల నాయకుల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. జూన్ 4న ఈ ఉత్కంఠకు తెరపడనుంది. అయితే.. ఇంతలోనే అన్ని పార్టీలు ప్రమాణ స్వీకారం డేట్లు, ప్లేసులు కూడా ప్రకటించేస్తున్నాయి. విశాఖలో జగన్ ప్రమాణ స్వీకారం చేస్తారని బొత్స ప్రకటిస్తే... అమరావతిలో చంద్రబాబు ప్రమాణం చేస్తారని బుద్దావెంకన్న ప్రకటించారు. అయితే.. బుద్దా వెంకన్న వరుసగా కొన్ని హాట్ కామెంట్స్ చేస్తున్నారు. చంద్రబాబు సీఎంగా ప్రమాణం చేసినపుడు లోకేష్‌కు టీడీపీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించాలని శుక్రవారం కోరారు. దీనిపై టీడీపీలో పెద్ద ఎత్తున చర్చ నడిచింది. అయితే.. టీడీపీ గురించి చర్చ జరిగిన ప్రతీసారి జూనియర్ ఎన్టీఆర్ అంశం తెరపైకి వస్తుంది. దీంతో.. తారక్ పై చర్చ తెరపైకి వచ్చింది. దీనికి కూడా ఎవరూ ఊహించని సమాధానం బుద్దా వెంకన్న చెప్పారు. జూనియర్ ఎన్టీఆర్ కు టీడీపీతో సంబంధం లేదని బాంబ్ పేల్చారు. బుద్దా వెంకన్న చేసిన ఈ ట్వీట్ రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారింది. జూనియర్ ఎన్టీఆర్ 2014, 2019, 2024 ఎన్నికల్లో టీడీపీ కోసం ప్రచారం చేయలేదని మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న చెప్పారు. ఆయనకు పార్టీతో సంబంధం లేదని స్పష్టం చేశారు.

# ఆర్మూర్ అభివృద్ధికి సహకరించాలి

## సీఎంకు కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ ఇంచార్జ్ వినతి



**విశ్వంభర, ఆర్మూర్ మే 25:** ఆర్మూర్ నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలి సీఎం రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ ఇంచార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో శనివారం ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ఆర్మూర్ నియోజకవర్గ సమస్యలపై చర్చించి నియోజకవర్గ అభివృద్ధికి నిధులను మంజూరు చేయాలని సీఎంని కోరారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని వినయ్ రెడ్డి పేర్కొన్నారు.

# ఏవీ కళాశాలలో 4 కొత్త కోర్సులు




**విశ్వంభర, హైదరాబాద్ మే 25:** హైదరాబాద్ నగరంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతున్న విద్యా సంస్థ అయినా ఏ.వీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కామర్స్ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం నుంచి డిగ్రీ స్థాయిలో 4 కొత్త కోర్సులను ప్రవేశపెడుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. సీహెచ్ రాజాలింగం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఉపాధి అవకాశాలతో పాటు నైపుణ్యాభివృద్ధినీ పెంచే దిశగా ఈ కోర్సులు దోహదం చేస్తాయని వివరించారు. ఈ విద్యా సంవత్సరం నుండి ఏ.వి కళాశాలలో అందుబాటులోకి రానున్న కోర్సుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. 1) బీఏ జర్నలిజం, 2) డేటా సైన్స్, 3) బీకాం ఫైనాన్స్, 4) బయో టెక్నాలజీ కోర్స్ లను విద్యార్థులకు కళాశాల యాజమాన్యం అందుబాటులోకి తీసుకు రానున్నట్లు కరస్పాండెంట్ కే గౌతమి పేర్కొన్నారు. వివరాలను దోస్త్ వెబ్ సైట్లో పొందుపరిచినట్లు తెలిపారు. అయితే గడిచిన విద్యా సంవత్సరంలో బీబీఏ లాజిస్టిక్స్ ను ప్రవేశపెడితే విద్యార్థుల నుంచి ఆధరణ లభించిందని, ప్రస్తుతం వాళ్లు డిగ్రీ ద్వితీయ సంవత్సర అభ్యసిస్తున్నరాని, మూడవ సంవత్సరం నుంచి కంపెనీ విద్యార్థులకు రూ.10వేల వరకు స్టైపాండ్ ఇస్తుందని, నాలుగవ సంవత్సరంలో వారికి ఉద్యోగ భద్రత అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. గడిచిన విద్యా సంవత్సరంలో బీఎస్సీ హానర్స్ కోర్సును కూడా తీసుకొచ్చామని దీనికి కూడా ఉద్యోగ భద్రత అవకాశాలు పుష్కలంగా ఉన్నట్లు తెలియజేశారు. దోస్త్ వెబ్ సైట్ లోని ఏవీ కళాశాలలో కోర్స్ ల వివరాలన్నీ పొందుపరచాబడ్డాయని పేర్కొన్నారు.

# కేదార్ నాథ్, చార్ ధామ్‌లో భారీ వర్షం



**విశ్వంభర, ఉత్తరాఖండ్ :** కేదార్‌నాథ్, యమునోత్రి, బద్రీనాథ్‌తో సహా చార్ ధామ్ యాత్రలో పాల్గొన్న భక్తులకు ఉత్తరాఖండ్ ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది. ఉత్తరాఖండ్ వాతావరణ సూచన ప్రకారం...కొండ జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. మే 26 నుంచి 28 మధ్య చాలా జిల్లాల్లో ఎల్లో అలర్ట్ ప్రకటించారు. ఇక్కడ పిడుగులు, బలమైన గాలులు, వర్షం కారణంగా సున్నితమైన ప్రదేశాల్లో రాళ్లు జారిపోవడంతో పాటు వర్షపు కాలువల్లో ఒక్కసారిగా నీరు పెరుగుతుందని హెచ్చరించారు. ఇలాంటి పరిస్థితుల్లో చార్ధామ్ యాత్రకు వెళ్లే యాత్రికులు సురక్షితంగా ప్రయాణించాలని విజ్ఞప్తి చేశారు. ఉత్తరకాశీ, రుద్రప్రయాగ్, చమోలి, బాగేశ్వర్, పితోర్‌గఢ్, టెహ్రీ, అల్మోరా, చంపావత్ జిల్లాల్లో ఆదివారం తేలికపాటి వర్షాలు, ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం డైరెక్టర్ బిక్రమ్ సింగ్ తెలిపారు. ఇతర జిల్లాల్లో వాతావరణం పొడిగా ఉంటుందని, మైదాన జిల్లాల్లో పగటిపూట బలమైన గాలులు వీస్తాయి అని అన్నారు. మే 26 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా వాతావరణంలో మార్పు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని, ముఖ్యంగా కొండపాక జిల్లాల్లో కొన్ని చోట్ల ఒకటి రెండు రౌండ్లు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. కొండ ప్రాంతాలకు అలర్ట్ జారీ చేస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# విద్యుదాఘాతంతో స్తంభంపైనే లైన్‌మెన్ మృతి



**విశ్వంభర, సంగారెడ్డి :** సంగారెడ్డి జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. జూనియర్ లైన్‌మెన్ విద్యుదాఘాతంతో స్తంభంపైనే మృతిచెందాడు. విద్యుత్ స్తంభంపై వైర్లు సవరిస్తుండగా కరెంట్ షాక్‌కు గురయ్యాడు. దీంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండల పరిధిలోని మల్లికార్జునపల్లిలో జరిగింది. వివరాల ప్రకారం.. సంగారెడ్డికి చెందిన బాల్ రాజు గత అక్టోబర్‌లో మునిపల్లి మండలం మల్లికార్జునపల్లి జూనియర్ లైన్‌మెన్‌గా నియామకమయ్యాడు. కాగా, శుక్రవారం ఉదయం గ్రామంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. దీంతో బాల్ రాజు స్తంభంపైకి ఎక్కి విద్యుత్ తీగలు సరిచేస్తుండగా ఆకస్మాత్తుగా విద్యుత్ సరఫరా కావడంతో విద్యుదాఘాతానికి గురయ్యాడు. ఈ క్రమంలో స్తంభంపై ఉన్న విద్యుత్ తీగలకు చిక్కుకొని ప్రాణాలు వదిలాడు. విషయం తెలుసుకున్న అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.



# నీటితోనే ప్రకృతి మనుగడ

నీరు ప్రకృతిలో ఉన్న సమస్త జీవులకు ప్రాణాధారం. ప్రాణికోటి జీవించడానికి గాలి ఎంత అవసరమో నీరూ అంతే అవసరం. నీరే లేకపోతే పచ్చని చెట్లు, పారే నదులు, జీవులు, మహా సముద్రాలు ఏమీ ఉండవు. భారత్‌లో సింధు నాగరికత, ఈజిప్టులో నైలు నది నాగరికత ఇలా ప్రపంచ నాగరికతలు నదీ తీరాలు, నీటి వనరులకు సమీప ప్రాంతంలో విలసిల్లాయి. మన చరిత్రంతా జలవనరుల తోనే ముడిపడి ఉంది. నీటిని పరిరక్షించు కోవాలనే నినాదాన్ని ప్రాచీన నాగరికతలు వెల్లడించాయి.

**ప్రపంచంలో 80 దేశాల్లో నీటి ఎద్దడి**

నీటి ఎద్దడిని ప్రపంచంలో 80 దేశాలు ఎదుర్కొంటున్నాయి. గొంతు తడుపుకునే చుక్క నీటికోసం మైళ్లకు మైళ్లు నడిచి పోవాల్సిన దుస్థితిలో నేటికీ కొనసాగుతుంది. వేసవిలో చాలా చోట్ల నీటి కొరతతో కనీసం తాగు నీరు లేక ఎంతో మంది బిందెలతో బహు దూరం కిలో మీటర్ల వరకు నడిచి వెళ్లి త్రాగు నీటిని తెచ్చుకునే అనివార్య పరిస్థితులను చూస్తూనే ఉన్నాం.

భూమి మీద తాగుచినీటి కంటే సముద్రపు నీరు చాలా ఎక్కువ పరిమాణంలో ఉంది. మనం నివసించే భూగోళంలో ఉన్న నీటి వనరులలో 99% ఉన్నది ఉప్పునీరే. ఇది 97% సముద్రాల్లోనే ఉంది. మిగతాది నదులు, చెరువుల్లో ఉంది త్రాగడానికి పనికొచ్చే నీరు 1% మాత్రమే. ప్రపంచ వ్యాప్తంగా త్రాగడానికి ఉపయోగపడే నీరు 0.3% మాత్రమే.

నీటితో జీవం అంకురించింది. ప్రకృతి మనుగడ నీటితోనే కొనసాగుతోంది. జీవవైవిధ్య పరిరక్షణ, జీవం జలంతోనే సాధ్యమవుతుంది. ఇవన్నీ తెలిసినా.. నీటిని వృథా చేస్తున్నాం.. నీటి వనరుల్ని వ్యర్థాలతో కలుషితం చేస్తున్నాం. ప్రపంచంలో కోట్లాది మంది తాగడానికి నీరు లేక దాహంతో అల్లాడుతున్నారు.

ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగితే.. 2050 నాటికి ఈ భూమ్మీద తాగడానికి పుష్కలమైన నీరు ఉండదని, ప్రజలు స్నానాలు చేయడం మానేసి శరీరానికి రసాయనిక లేపనాలు రాసుకుంటారనీ.. (కెమికల్ బాత్) వాటితోనే స్నానాలు చేస్తారని.. దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వ్యాఖ్యానించారంటే పరిస్థితి ఎలా ఉంటుందో అంచనా వేయొచ్చు.

నీటి సంరక్షణ చర్యల్లో భాగంగా.. ఉన్న నీటిని సద్వినియోగం చేసు కోవడం, వృథాను అరికట్టడం, పొదుపుగా వాడటం, పునర్వినియోగం తదితరాలన్నింటికీ ప్రాధాన్య మివ్వాలి.

- రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

# జలమే.. నారాయణుడు

భారతీయులకు నీటి విలువ తెలుసు కనుకే నదులను పూజించే ఆచారం ఉంది. నీటిని పూజించి, నదులకు, చెరువులకు, జలాశయాలకు హారతులిస్తారు. నారం అంటే నీరు, నీటిలో ఉంటాడు కాబట్టి శ్రీమహావిష్ణువుకు నారాయణుడు అని పేరు. నీటినే రూపంగా స్వీకరించి విష్ణువు నీటి విలువను చెప్తున్నాడు. శివుడు ఏకంగా గంగను తన తలపై ధరించి గంగాధరుడయ్యాడు. నీటిని వృథా చేయడం సృష్టికి, భగవత్తత్వానికి, సమస్త ప్రాణకోటికి వ్యతిరేకమని పురాణాలు, ప్రాచీన గ్రంథాలు స్పష్టం చేస్తున్నాయి. నీరు మూడు రూపాలలో... ఘన రూపం అంటే మంచు గడ్డల రూపంలోను, ద్రవ రూపం, సముద్రాలు, నదులు, తటకములు మొదలగునవి, వాయు రూపంలో భూమండలం పై 71 శాతానికి పైగా ఆవరించి ఉంది. కొత్త కొత్త సమ్మేళన పదార్థముల తోను, విషపూరిత రసాయనల వల్ల నీరు కలుషితమౌతుంది. అలా కలుషితమైన జలం తిరిగి ఆవిరి రూపం ధరిస్తుంది. ఈ క్రమంలో ఆ జలం తనలోని ఇతర కలుషిత పదార్థములను కలుపుకొని వాయు రూపంలో మేఘాలుగా మారి అక్కడి వాతావరణం అనుకూలించగానే ద్రవించి తిరిగి వర్ష రూపంలో తిరిగి భూమిని చేరుతున్నది. ఆ కలుషిత మేఘాలు వర్షించినపుడు రంగుల్లో వర్షం కురవడం, ఆమ్ల వర్షా లు కురవడము సర్వ సాధారణం. దాంతో ప్రకృతికి అపార నష్టము జగురుతుంది.





# జాతి నిర్మాణానికి యువతే కీలకం

జాతి నిర్మాణంలో యువత పాత్ర చాలా కీలకం అన్నది నిర్వివాదాంశం. నేటి యువతే రేపటి భవిత అంటారు. యువతకు గల శక్తి అంతులేనిది, అపారమైనది. దేశ ఉన్నతికి, ఔన్నత్యానికి ఈ శక్తిని ఫణంగా పెడితే ఎన్నో తిరుగులేని విజయాలే సాధ్యం. ఈ శక్తి ఎప్పుడూ అనుకూల పథంలో సాగాల్సి ఉంది. యువ శక్తి దేశానికి ఎంత మేలు చేస్తుందో .. గతి తప్పితే అంతకు రెట్టింపు కీడు.

యువత సామాజిక స్పృహ కలిగి, యువత దురలవాట్లకు బానిసలు కాకుండా ఉండాలి. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అభివృద్ధికి కృషి చేయాలి, యువత ఉద్యోగ అవకాశాలను వినియోగించుకోవాలి. 50 శాతం యువత నేడు ఉద్యోగాల కోసం ఆన్ లైన్ ద్వారా అన్వేషించడం చూస్తే ఉద్యోగ వేట తీరుతెన్నులూ మారిపోతున్నాయని తెలుస్తుంది. రోజూ రవాణా రద్దీలో ఇరుక్కునే కన్నా ఇంటి నుంచి ఆన్‌లైన్‌లో పనిచేయడానికి ఇష్టపడుతున్నారు. భారత్‌లో ఇప్పటికే 43 శాతం ఉద్యోగులు ఈ సౌకర్యాన్ని ఉపయోగించు కుంటున్నారని ఒక సర్వే తెలిపింది. అదే సమయంలో తమకు ఇష్టమైన ఉద్యోగాలను, వేతనాలను పొందగలమనే నమ్మకం యువతలో ఉండటం లేదనీ స్వయంగా రిజర్వు బ్యాంకు అధ్యయనం తెలిపింది. అందుకే భారత్‌లో సంభవిస్తున్నది ఉపాధి రహిత అభివృద్ధి అని రాజకీయ పార్టీలు విమర్శిస్తున్నాయి. ఈ పరిస్థితిలో యువత ఉద్యోగాన్వేషణ కన్నా సొంత



వ్యాపారాలు పెట్టుకోవడం మేలని భావిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం వారి ఆకాంక్షలకు దన్నుగా వివిధ పథకాలతో ముందుకు వస్తున్నది. వారు ఉద్యోగ వ్యాపారాల్లో రాణించడానికి కావలసిన నైపుణ్యాలను అందించడానికి స్కిల్ ఇండియా కార్యక్రమాన్ని ప్రకటించింది. కానీ, ఈ పథకాలు ఆచరణలో ఆశించిన ఫలితాలను ఇవ్వలేక పోతున్నాయి.

కాలంతోపాటు యువత తామూ మారుతూ సమయస్ఫూర్తితో అవకాశాలను అందిపుచ్చుకోవాలి. ఉదాహరణకు ఆటోమేషన్, ఏఐ వల్ల ఐటీ రంగంలో ఉద్యోగాలు తగ్గడంతో ఇంజినీరింగ్, సైన్స్ పట్టభద్రులు డిజిటల్ మార్కెటింగ్ వంటి కొత్తదారులు వెతుక్కుంటున్నారు. సిబ్బంది అంతా ఒకే కార్యాలయంలో లేక కార్ఖానాలో కలిసి పనిచేసే రోజులు పోతున్నాయి. మేనేజర్ ఒకచోట ఉండి, వేర్వేరు ప్రాంతాల్లోని సిబ్బందితో పనిచేయించే రోజులు వచ్చాయి. సామాజిక మాధ్యమాల్లో, స్మార్ట్ ఫోన్లలో మాటామంతీ జరపడంలో ఆరితేరిన నేటి తరం, ఈ తరహా రిమోట్ నిర్వహణలో సులువుగా ఇమిడి పోగలుగుతుంది. ఆశలు, ఆశయాలు, వారు ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లను గుర్తించి, వాటిని అధిగమించడానికి ఆచరణీయ ప్రణాళికలను చేపట్టడం ప్రభుత్వ విధి. కార్పొరేట్ రంగం కూడా యువ సిబ్బంది ఉద్యోగంలో, జీవితంలో విజేతలుగా ఎదగడానికి తోడ్పడే నిర్వహణ విధానాలను అనుసరించాలి. 21వ శతాబ్దంలో విజయ సాధన అంత తేలిక కాదని యువతరం అనుభవంలో తెలిసి వస్తున్నది. నేడు జీవితంలో రాణించాలంటే ఐఐటీ, ఐఐఎంల వంటి ఉత్కృష్ట విద్యా సంస్థల్లో పట్టభద్రులవక తప్పదనే భావన నెలకొంది. రేపటి కృత్రిమ మేధ యుగంలో భారత్ తరహా మొక్కుబడి, బట్టీ చదువులకు స్థానం ఉండదు. ఈ వాస్తవాన్ని గుర్తెరిగి విద్యార్థులు చొరవ, సృజన శీలతలను ఇనుమడింప జేసుకోవాలి. వారికి కావలసిన ప్రాతిపదికను తల్లిదండ్రులు, గురువులు, పాలకులు ఏర్పరచాలి. ఆ పని చేసినప్పుడు మాత్రమే యువతరం భారత సామాజిక, ఆర్థికాభివృద్ధికి మూలస్తంభాలుగా నిలబడగలుగుతుంది.

- రామకిష్టయ్య సంగన భట్ల
9440595494

# కుంటుబడుతున్న కుటుంబ వ్యవస్థ

భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు, నాగరికత పురోగతికి మూలమైనది ఉమ్మడి కుటుంబ వ్యవస్థ. ఆ వ్యవస్థ మూలాలే నేడు ఆధారాలను కోల్పోతున్నాయి. రక్త సంబంధము, సహచరత్వము, ఒకే నివాసం అంశాల విషయంలో కుటుంబ నైతిక, సామాజిక సూత్రాలు, సమైక్యత, సంఘటిత సమిష్టి జీవన విధానం గురించి ఈ కాలంలో పట్టింపులు లేకుండా పోతున్నాయి.

కుటుంబం అనగా ఒకే గృహంలో నివసించే కొంత మంది సమూహం. వీరు సాధారణంగా పుట్టుకతో లేదా వివాహముతో సంబంధమున్న వారు. సమాజంలో వివిధ మతపరమైన వివాహ చట్టాలు కుటుంబ వ్యవస్థను గుర్తించాయి.

నాగరికత విస్తరణకు పూర్వమే మనదేశంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఉందని వివిధ గ్రంథాల్లో పొందుపరచబడింది. నాగరిక ప్రపంచంలోనూ మన దేశంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్థిల్లింది. మనదేశంలో ఉమ్మడి కుటుంబాలు సిరిసంపదలతో తూలతూగాయనడంలో సందేహం లేదు. ఒక కుటుంబంలో తాత మొదలు వారి పిల్లలు వారి పిల్లలు ఇలా మూడు నుంచి నాలుగు తరాలు ఉమ్మడి అనే గొడుగు కింద ఒదిగి పోయేవి. ఇంటిలోని పెద్దకు అందరూ గౌరవం ఇవ్వాల్సిందే. ఆయన మాటే వేదవాక్కు. అందరిదీ ఉమ్మడి వ్యవసాయమే. సమష్టి సంపదనే, సమష్టి భోజనాలే ఉండే వంటే ముచ్చటేస్తుంది. తల్లిదండ్రులు, అత్త మామలు, అక్క చెల్లెళ్లు, అన్నదమ్ములు, బావా మరదళ్లు, బంధు మిత్రులు, తాతలు, బామ్మలు, మనవలతో కళకళలాడే ఉమ్మడి కుటుంబాలు ఆప్యాయతలు ప్రేమానురాగాలకు నిలయాలు.

ఒకే ఇంట్లో ఉన్నా.. పలుకరించుకోలేని దుస్థితి

ఆధునిక యుగంలో ఒకే ఇంట్లో ఉన్నప్పటికీ ఒకరినొకరు పలుకరించుకునే సమయం చిక్కని కుటుంబాలు ఎన్నో.. కేవలం ఫోన్‌లోనో, మొబైల్‌లోనో యోగ క్షేమాలు కనుక్కునే కుటుంబాలు కూడా లేకపోలేదు. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలకు మనదేశం పుట్టిల్లు. ఇప్పుడు ఆ సంస్కృతి భూతద్దంతో వెతికినా దొరకదంటే అతిశయోక్తి కాదు. అనేక కుటుం బాలు వ్యక్తిగత కారణాలతో విచ్ఛిన్నం కావడం మనం రోజూ చూస్తూనే ఉన్నాం. అయినప్పటికీ మన దేశంలో అనేక కుటుంబాల మధ్య కనిపించే అన్యోన్యతా భావం మరే దేశంలోనూ కనిపించదు. విదేశీయుల పాలనలో ఉమ్మడి కుటుంబాలుగా చెలామణి అయిన ఎన్నో కుటుంబాలు నవనాగరికంలో విచ్ఛిన్న మయ్యాయి.

డబ్బు సంపాదన కోసం కనీసం భార్యభర్తలు కూడా ఒక చోట కూర్చుని ఒకరినొకరు పలకరించుకునే సమయం చిక్కడం లేదంటే మన కుటుంబాలు ఎంతగా విచ్ఛిన్న మయ్యాయో అర్థం చేసుకోవచ్చు. ఉమ్మడి కుటుంబాలలో కలిసి మెలిసి మనగలిగే మనస్తత్వాలు లోపించి పెళ్లయిన మరునాడే వేరు కాపురాలు పెట్టుకుని జంటలుగా ఒంటరై పోతున్నారు. దీంతో సలహాలిచ్చే పెద్ద దిక్కులు లేకపోవడం, ఆపదలో ఆదుకునే ఆత్మీయులు దూరం కావడం, కనీసం మనసులోని బాధలను పంచుకునే బంధువులు కరువవ్వడం నేటి సమాజంలో ఎంతో బాధాకరం.

కుటుంబ దౌర్జన్యం చట్టం 498ఏ ను దుర్వినియోగం చేయడం ద్వారా కొందరు భార్యలు, భర్తలతో పాటు వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులను తప్పుడు కేసులతో వేధిస్తున్నారు. బోగస్ వరకట్న కేసులతో దేశవ్యాప్తంగా వేల మంది పురుషులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. భార్యాభర్తల మధ్య చోటు చేసుకున్న విభేదాలు న్యాయస్థానం వెలుపలనే పరిష్కరించు కోవడం సముచితంగా ఉంటుందని విజ్ఞులు, అనుభవజ్ఞులు అభిప్రాయం.

- రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494





## గన్ పౌడర్ పేలి 20 మంది మృతి

**విశ్వంభర, బెమెతారా:** ఛత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. బెమెతారా జిల్లాలోని గన్‌పౌడర్ పేలి 20 మంది మృతి చెందారు. బెర్లా బ్లాక్‌లోని బోర్సీ గ్రామంలో ఉన్న స్పెషల్ బ్లాస్ట్ లిమిటెడ్ గన్‌పౌడర్ ఫ్యాక్టరీలో ఈ ప్రమాదం జరిగింది. కార్మికులు పనుల్లో నిమగ్నమై ఉండగా అకస్మాత్తుగా భారీ శబ్దం వచ్చినట్టు స్థానికులు చెబుతున్నారు. ఈ ఘటనలో 20 మంది మృతి చెందగా.. పలువురు తీవ్ర గాయాలు అయ్యాయని తెలుస్తోంది. గాయపడిన వారిలో చాలా మంది పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపడుతున్నారు. పేలుడుకు గల కారణాలను తెలుసుకునేందుకు దర్యాప్తు ప్రారంభించారు. శిథిలాల కింద ఇంకా కొంతమంది చిక్కుకొని ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో ఫ్యాక్టరీలో 40 మందికిపైగా విధుల్లో ఉన్నట్టు తెలుస్తోంది. పేలుడు ప్రభావం తంతో స్థానికంగా ఉండే చాలా ఇళ్లు కూడా బీటలు వారాయని స్థానికులు చెబుతున్నారు. ఘటన తర్వాత స్థానికులు ఆందోళన చేపట్టారు. ఫ్యాక్టరీలోని కార్యాలయాన్ని ధ్వంసం చేశారు. బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కంపెనీ యాజమాన్యం ఎటువంటి భద్రతా చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మాజీ మంత్రి మల్లారెడ్డికి హైకోర్టులో చుక్కెదురు



**విశ్వంభర, మేడ్చల్:** మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డికి బీఆర్ఎస్ అధికారం కోల్పోయినప్పటి నుంచి వరుస షాకులు తగులుతున్నాయి. తాజాగా హైకోర్టులో మల్లారెడ్డికి చెక్కెదురైంది. జీడిమెట్లలోని రెండున్నర ఎకరాల స్థల వివాదంపై ఉపశమన కల్పించాలని మల్లారెడ్డి తరపున న్యాయవాది పిటిషన్‌ను సమర్పించారు. అయితే హైకోర్టు ఈ పిటిషన్‌ను తిరస్కరించింది. ఈ వివాదంలో ఉపశమన ఆదేశాలకు నిరాకరించింది. జీడిమెట్లలోని సర్వే నంబర్ 82, 83లోని స్థల వివాదంలో మల్లారెడ్డి, ఆయన అల్లుడు రాజశేఖర్‌రెడ్డిపై కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. తమ అధీనంలో ఉన్న భూమిలో జోక్యం చేసుకోకుండా పోలీసులకు, తహసీల్దార్‌కు ఆదేశాలు ఇవ్వాలని మల్లారెడ్డి, ఆయన కుటుంబం కలిసి కోర్టులో పిటిషన్ వేశారు. సివిల్ కోర్టుల్లో అనేక వ్యాజ్యాలు పెండింగ్‌లో ఉన్నందున పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని కోర్టు ఆదేశాలు ఇచ్చింది. వివాదాస్పద భూమికి సంబంధించిన రికార్డులను తమ ముందు ఉంచాలని ప్రతివాదులకు సైతం ఆదేశించింది. ఈ మేరకు హైకోర్టు విచారణను వారం రోజులు వాయిదా వేసింది.

## ప్రవాస పారిశ్రామిక వేత్తలకు కాంగ్రెస్ ప్రభుత్వం సకల సౌకర్యాలు కల్పిసుంది: కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**విశ్వంభర, అమెరికా మే 25 :** అమెరికా వాషింగ్టన్ డీ.సీ. లోని సియాటెల్ లో జరుగుతున్న తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ మెగా కన్వెన్షన్ కు ముఖ్యఅతిథిగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొని మెగా కన్వెన్షన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ బిడ్డలంతా ఎక్కడున్న కలిసిమెలిసి ఉండాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రవాసీయులు అనునిత్యం కృషి చేస్తున్నారని తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని, పెట్టేందుకు ముందుకు రావాలని కోమటిరెడ్డి అన్నారు. తెలంగాణలో పెట్టుబడులతో వచ్చే ప్రవాస పారిశ్రామిక వేత్తలకు కాంగ్రెస్ ప్రభుత్వం సకల సౌకర్యాలు కల్పిసుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు ఎమ్మెల్యేలు అనిరుధ్ రెడ్డి, మదన్ మోహన్ రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డితో పాటు తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ అధ్యక్షులు పైల్ల మల్లారెడ్డి మరియు టీటీఏ ప్రెసిడెంట్ వంశీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ యువ నాయకుడు దారుణ హత్య!

**విశ్వంభర, మదనపల్లె :** అన్నమయ్య జిల్లాలో దారుణ ఘటన వెలుగు చూసింది. మదనపల్లె పట్టణంలోని శ్రీవారి నగర్‌లో వైసీపీ యువ నాయకుడు పుంగనూరు శేషాద్రి దారుణ హత్యకు గురయ్యాడు. శుక్రవారం అర్ధరాత్రి ఇంట్లో ప్రవేశించిన దుండగులు కత్తులతో విచక్షణ రహితంగా దాడి చేశారు. భార్య ముందే భర్తను కిరాతకంగా నరికి చంపేశారు. విషయం తెలుసుకున్న మదనపల్లె డీఎస్పీ ప్రసాద్ రెడ్డి.. ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు.

## ఇద్దరు వ్యక్తులకు తీవ్రగాయాలు



**విశ్వంభర, కొత్తకోట:** వనపర్తి జిల్లా కొత్తకోట మండలం పాలెం గ్రామ సమీపంలో 44వ, జాతీయ రహదారిపై బైక్ పై వెళుతున్న ఇద్దరు వ్యక్తులను బస్సు ఢీ కొట్టిన సంఘటన చోటుచేసుకుంది .పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఆత్మకూరు గ్రామానికి చెందిన ఎల్లప్ప,(27) రంగాపురం గ్రామానికి చెందిన శివ (25) శనివారం సాయంత్రం ఇద్దరు కలిసి హైదరాబాద్ కు బైక్ పై వెళుతుండగా కడప డిపో కు చెందిన ఆర్టీసీ బస్సు బైకును ఢీ కొట్టడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా వీరిలో ఎల్లప్ప పరిస్థితి విషమంగా ఉండడంతో 108 వాహనంలో వనపర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించినట్టు పోలీసులు తెలిపారు.



- గుజరాత్‌లోని రాజ్ కోట్ టీఆర్పీ గేమింగ్ జోన్‌లో ఘటన
- మృతుల్లో ఎక్కువ మంది చిన్నారులే..
- నిర్వాహకుల నిర్లక్ష్యమే కారణమంటున్న పోలీసులు
- తీవ్ర విచారం వ్యక్తం చేసిన ప్రధాని నరేంద్ర మోదీ
- రూ.4 లక్షలు ఎక్స్ గ్రేషియా ప్రకటించిన సీఎం భూపేంద్ర భాయ్ పటేల్

# గేమింగ్ జోన్‌లో ఘోర అగ్నిప్రమాదం... 22 మంది మృతి

**విశ్వంభర, రాజ్ కోట్:** గుజరాత్ లోని రాజ్ కోట్ నగరంలో ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. ఇక్కడి టీఆర్పీ గేమింగ్ జోన్ లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో 22 మంది మృత్యువాతపడ్డారు. పలువురు గాయపడ్డారు. మృతుల్లో చిన్నారులు కూడా ఉన్నట్టు భావిస్తున్నారు. 20 మంది చిన్నారులను అధికారులు కాపాడారు. ఈ ప్రమాదంపై రాజ్ కోట్ పోలీస్ కమిషనర్ రాజు భార్గవ స్పందించారు. ఇప్పటివరకు ఘటన స్థలం నుంచి 22 మృతదేహాలను వెలికితీసినట్టు తెలిపారు. టీఆర్పీ గేమింగ్ జోన్ లో శనివారం సాయంత్రం అగ్నిప్రమాదం సంభవించిందని, ప్రస్తుతానికి అక్కడ మంటలు అదుపులోకి వచ్చాయని, సహాయక చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని సీపీ పేర్కొన్నారు. గేమింగ్ జోన్ నిర్వాహకుల నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగినట్టు భావిస్తున్నామని తెలిపారు. ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. రాజ్ కోట్ లో అగ్నిప్రమాదం తీవ్రంగా కలచివేసిందని తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని వెల్లడించారు. కాగా, ఈ ఘటనలో మృతి చెందిన వారికి రూ.4 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా అందిస్తున్నట్టు గుజరాత్ సీఎం భూపేంద్ర భాయ్ పటేల్ ప్రకటించారు. గాయపడిన వారికి రూ.50 వేలు ఇస్తామని తెలిపారు.

# కౌంటింగ్ విధులు పారదర్శకంగా నిర్వర్తించాలి

- ఏ చిన్న పొరపాటుకు తావివ్వరాదు
- కౌంటింగ్ హాల్ లోకి మొబైల్ ఫోన్లు అనుమతించబడవు
- జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్




**విశ్వంభర, హైదరాబాద్ మే 25:** లోక్ సభ ఎన్నికలకు సంబంధించి కౌంటింగ్ ప్రక్రియ సజావుగా పారదర్శకంగా జరిగేలా కౌంటింగ్ సిబ్బంది తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ కౌంటింగ్ సిబ్బందికి సూచించారు. లోక్ సభ ఎన్నికల్లో భాగంగా శనివారం బంజారాహిల్స్ లోని కొమరం భీమ్ భవనంలో మైక్రో అబ్జర్వర్లు, కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్స్, ఏఆర్ఓలకు కౌంటింగ్ ప్రక్రియపై శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ.. కౌంటింగ్ సిబ్బంది ఓట్ల లెక్కింపు సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. జిల్లాలో ఓట్ల లెక్కింపునకు మొత్తం 16 కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. సెగ్మెంట్ల వారీగా ఓట్ల లెక్కింపు పక్కాగా జరిగేలా పర్యవేక్షణ ఉంటుందని, కౌంటింగ్ ఉదయం 8:00 గంటలకు ప్రారంభమవుతుందని, నిర్ణీత సమయానికి ఓట్ల లెక్కింపు ప్రారంభించాలన్నారు. ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా ఎన్నికల సంఘం నిబంధనలు పాటించాలని సూచించారు. ఓట్ల లెక్కింపు సమయంలో ఈవీఎంలలో ఏదైనా సాంకేతిక సమస్య తలెత్తితే సంబంధిత నిపుణులు అందుబాటులో ఉండి సరి చేస్తారని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా అన్ని సెగ్మెంట్లలో ఓట్ల లెక్కింపునకు ప్రతి హాల్లో 14 టేబుళ్లను ఏర్పాటు చేస్తున్నామని, రౌండ్ల వారీగా కౌంటింగ్ జరుగుతుందన్నారు. ప్రతి టేబుల్ కు ఒక మైక్రో అబ్జర్వర్, కౌంటింగ్ సూపర్వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్ ఉంటారని ఆయన వివరించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో పారదర్శకంగా కౌంటింగ్ జరగడంలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర చాలా కీలకమైనదని, మైక్రో అబ్జర్వర్లు రౌండ్ వారీగా ప్రతి రిపోర్ట్ ను ఎన్నికల అబ్జర్వర్లకు ఇవ్వాలని చెప్పారు. కౌంటింగ్ ప్రక్రియలో ఏ సమస్య ఉన్న ఏఆర్ఓకు దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. కౌంటింగ్ హాల్లోకి మొబైల్ ఫోన్లు అనుమతించబడవని స్పష్టం చేశారు. కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించి అన్ని విషయాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. నిబంధనలను పాటిస్తూ, పూర్తి పారదర్శకంగా నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని అన్నారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి ఈ సందర్భంగా వీవీ ప్యాట్ స్లిప్పుల కౌంటింగ్, పోస్టల్ బ్యాలెట్ లెక్కింపునకు సంబంధించిన ఆయా ప్రక్రియను వివరించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ అదనపు కలెక్టర్, సికింద్రాబాద్ రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జాయింట్ సీఈఓ, అడిషనల్ కమిషనర్ (యూబీడీ) జిల్లా ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి సునంద రాణి, ఏఆర్ఓలు, మైక్రో అబ్జర్వర్లు, కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.


PTI

# చార్‌ధామ్ యాత్రలో 52 మంది మృతి

**విశ్వంభర, కేదార్‌నాథ్ :** చార్‌ధామ్ యాత్రకు భక్తులు పోటెత్తుతున్నారు. రోజురోజుకు యాత్రికుల సంఖ్య అమాంతం పెరిగిపోతుంది. మే 10 నుంచి చార్‌ధామ్ యాత్ర కొనసాగుతోంది. అంటే 15 రోజుల్లోనే వేలాది మంది భక్తులు దర్శనాలకు పోటెత్తుతున్నారు. అయితే అక్కడ వాతావరణ పరిస్థితులకు యాత్రికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ 15 రోజుల్లో ఏకంగా 52 మంది మృతి చెందారని అధికారులు చెబుతున్నారు. మృతి చెందిన వారిలో వృద్ధులే ఎక్కువగా ఉన్నారు. పైగా ఎక్కువ మంది గుండెపోటుతోనే మృతి చెందారు. గంగోత్రిలో ముగ్గురు, యమునోత్రిలో 12 మంది బద్రీనాథ్ లో 14 మంది, కేదార్ నాథ్ లో 23 మంది చనిపోయారని అధికారులు తెలిపారు. ఎక్కువ మంది కేదార్‌నాథ్‌లో చనిపోయారు. కేదార్‌నాథ్‌లో వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేవు. యాత్రికులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. 50 ఏళ్లకు పైబడిన వారు చార్‌ధామ్ యాత్రకు రావాలనుకుంటే మెడికల్ టెస్టులు చేయించుకోవాలని సూచిస్తున్నారు. ఆరోగ్యం బాగా లేకపోతే రావద్దని సూచిస్తున్నారు. ఇప్పటి వరకు 9,67,302 మంది చార్ ధామ్ యాత్రను సందర్శించారు. కేదార్‌నాథ్‌లో వాతావరణం అనుకూలించక హెలికాప్టర్ ప్రమాదాలు కూడా జరిగే పరిస్థితులు కనిపిస్తున్నారు. శుక్రవారం కూడా ఓ హెలికాప్టర్ సాంకేతిక సమస్యతో పాటు.. వాతావరణం అనుకూలించక గాల్లో రౌండ్లు వేసింది. పైలట్ చాకచక్యంగా వ్యవహరించడంతో పెను ప్రమాదమే తప్పింది. కాబట్టి చార్‌ధామ్ యాత్రకు వృద్ధుల ఎక్కువగా రావొద్దని అధికారులు సూచిస్తున్నారు.

## రైలు కింద పడ్డ ప్రేమజంట.. ఆత్మహత్యా? కుట్ర కోణమా?

**విశ్వంభర, వరంగల్ :** వరంగల్ జిల్లాలో ఓ ప్రేమ జంట ఆత్మహత్యాయత్నం చేసుకుంది. వరంగల్ అండర్ బ్రిడ్జ్ సమీపంలోని ఏడు మోరీల దగ్గర రైలు పట్టాలపై పడి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ ఘటనలో యువతి మృతి చెందగా.. యువకుడి పరిస్థితి విషమంగా ఉంది. తీవ్ర గాయాలతో ఉన్న యువకుడిని ఎంజీఎం ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. దీనిపై విచారణ జరిపిన పోలీసులు యువతి పేరు సుష్మగా, యువకుడి పేరు చెన్నకేశవగా గుర్తించారు. అయితే.. ఈ కేసులో సంచలన విషయాలు బయటకు వస్తున్నాయి. ఖమ్మం సారథి నగర్‌కు చెందిన 17 ఏళ్ల యువతి సుష్మ, వరంగల్ కాశిబుగ్గకు చెందిన చెన్నకేశవ అనే యువకుడు కొన్ని నెలలుగా ప్రేమించుకుంటున్నారు. నాలుగు రోజుల క్రితం ఈ ఇద్దరు ఇంట్లో చెప్పకుండా వెళ్లిపోయారు. యువతి తల్లిదండ్రులు, బంధువులు ఆమె కోసం గాలించారు. చివరికి ఆమె ఆచూకీ కనిపించకపోవడంతో.. ఖమ్మం 3 టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఈ ఘటనకు కారణం ఆత్మహత్యాయత్నమా? మరేదైనా కారణం ఉందా అన్న కోణంలో పోలీసుల విచారణ చేస్తున్నారు. ఈ కేసులో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ ప్రేమ వ్యవహారం ఇంట్లో తెలుసా? లేదా? అనే దానిపై కూడా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సుష్మ మృతదేహాన్ని వరంగల్ ఎంజీఎం మార్చురీకి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

## మద్యం మత్తులో రెచ్చిపోయిన జంట అరెస్ట్



**విశ్వంభర, మేడ్చల్ :** హైదరాబాద్‌లో శుక్రవారం ఉదయం నడిరోడ్డుపై బీర్ తాగుతూ ఇదేంటని అడిగిన వారితో యువతీ యువకుడు హల్‌చల్ చేసిన విషయం తెలిసిందే. అంతేకాకుండా మద్యం మత్తులో మార్నింగ్ వాకర్స్‌పై సదరు యువతి ఇష్టమొచ్చినట్లు దుర్భాషలాడింది. నడిరోడ్డుపై మద్యం సేవించి, సిగరెట్ తాగుతూ ప్రశ్నించిన వారితో గొడవ పడుతున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా అయ్యాయి. ఈ మేరకు వాకర్స్‌తో గొడవ పడిన అలెక్స్ బొడి చేర్ల(25), అతడితో ఉన్న అమ్మాయిని నాగోల్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. వారిపై ఐపీసీ 341, 504 సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. సదరు యువతి పోలీస్ స్టేషన్‌లో ఉన్న ఫొటో వైరల్‌గా మారింది.

## అల్లు అర్జున్ కేసులో కానిస్టేబుళ్లు సస్పెన్షన్



**విశ్వంభర, కర్నూలు :** ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నంద్యాల పర్యటన ప్రభావం పోలీసులపై పడింది. నంద్యాలలో నటుడు అల్లు అర్జున్ పర్యటన వివాదం నేపథ్యంలో ఇద్దరు కానిస్టేబుళ్లు సస్పెన్షన్‌కు గురయ్యారు. కానిస్టేబుళ్లు స్వామి నాయక్, నాగరాజును వీఆర్‌కు పంపిస్తూ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 11వ తేదీన ఎమ్మెల్యే శిల్పారవి ఇంటికి అల్లు అర్జున్ వచ్చిన విషయం తెలిసిందే. భారీ జనసమీకరణ జరుగుతుందనే సమాచారం ముందస్తుగా ఇవ్వలేదని కానిస్టేబుళ్లపై చర్యలు తీసుకున్నారు. ఈ ఘటనపై ఎస్పీ రఘువీర్‌రెడ్డి, డీఎస్పీ రవీందర్‌రెడ్డి, టూ టౌన్ సీఐ రాజారెడ్డిలకు కేంద్ర ఎలక్షన్ కమిషన్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నెల 11న అల్లు అర్జున్ తన సతీమణి స్నేహారెడ్డితో కలిసి వైసీపీ అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఇంటికి వెళ్లారు. శిల్పా రవి అల్లు అర్జున్‌కు ఫ్రెండ్ కావడంతో ఆయనకు మద్దతు ప్రకటించేందుకు అల్లు అర్జున్ ఆయన తరఫున అక్కడికి వెళ్లి ప్రచారం చేశారు. అయితే, అల్లు అర్జున్ వస్తున్నారనే సమాచారం బయటకు రావడంతో వేలాది మంది జనం అక్కడకు చేరుకున్నారు. దీంతో అల్లు అర్జున్, శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డిపైనా కేసు నమోదైన విషయం తెలిసిందే.

విశ్వంభర V3 NEWS

## పోలైన ఓట్ల సంఖ్యను మార్చడం అసాధ్యం

**తేల్చిచెప్పిన కేంద్ర ఎన్నికల కమిషన్**

**విశ్వంభర, ఢిల్లీ:** సార్వత్రిక ఎన్నికల ఆరో విడత పోలింగ్ శనివారం సాయంత్రం ముగిసింది. మొదటి ఐదు దశలకు సంబంధించి నమోదైన ఓట్ల వివరాలను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. నియోజకవర్గాలవారీగా మొత్తం పోలైన ఓట్లు, పోలైన ఓట్ల గణాంకాలను తన వెబ్ సైట్‌లో వెల్లడించింది. పోలైన ఓట్ల సంఖ్యలో మార్పులు చేయడం అసాధ్యమని స్పష్టం చేసింది. ఎన్నికల ప్రక్రియకు హాని కలిగించేలా ఒక క్రమపద్ధతిలో కొందరు తప్పుడు కథనాలను వ్యాప్తి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేసింది. ఓటింగ్ పూర్తయిన 48 గంటల్లోగా ప్రతీ పోలింగ్ కేంద్రం వారీగా ఓటింగ్ శాతాలను ఈసీ వెబ్ సైట్‌లో ఉంచాలని కోరుతూ అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే ఇప్పటికే ఐదు దశలు ముగిసి... రెండు దశలు మిగిలి ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో ఈసీకి ఆదేశాలు జారీ చేయలేమని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ క్రమంలో ఈసీ గణాంకాలను వెబ్ సైట్లో ఉంచింది. ప్రతీ పార్లమెంట్ నియోజకవర్గంలో ఓటు హక్కును వినియోగించుకున్నవారి కచ్చితమైన సంఖ్యను వెల్లడించేందుకు ఓటర్ టర్నౌట్ డేటా ఫార్మాట్‌ను మరింత విస్తరించనున్నట్లు వెల్లడించింది. మొత్తం ఓటర్ల సంఖ్య, నమోదైన పోలింగ్ శాతం ఆధారంగా ఎంతమంది ఓటు వేశారో తెలుసుకోవచ్చునని తెలిపింది. ఈ రెండు వివరాలు ఇప్పటికే ప్రజల వద్ద అందుబాటులో ఉన్నట్లు వెల్లడించింది.

## జీతాలురాక గుండెపోటుతో అంబులెన్స్ డ్రైవర్ మృతి

**విశ్వంభర, పెద్దపల్లి :** చేసిన పనికి జీతాలు రాక మానసిక ఒత్తిడికి గురైన ఓ అంబులెన్స్ డ్రైవర్ గుండెపోటుతో మృతిచెందాడు. ఈ విషాద ఘటన పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలంలో జరిగింది. ఈ ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దాపూర్‌కు చెందిన రాజకుమార్ (52) జగిత్యాలలో 104 అంబులెన్స్ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. తోటి ఉద్యోగితో విధుల కోసం బైక్‌పై వెళ్లి కార్యాలయానికి తిరిగొస్తుండగా తీవ్ర అస్వస్థతకు గురై బైక్‌పై నుంచి కిందపడిపోయాడు. వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, సీపీఆర్ చేసి చికిత్స చేస్తుండగానే ప్రాణాలు కోల్పోయాడు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి 104 సిబ్బందికి వేతనాలు మంజూరు కాకపోవడం, జగిత్యాల డీఎంహెచ్‌వో శ్రీధర్ వేధింపుల కారణంగా రాజకుమార్ మనస్తాపంతో మృతిచెందాడని కుటుంబసభ్యులు, 104 సిబ్బంది ఆరోపిస్తున్నారు.

## తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

**ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో యూత్ కాంగ్రెస్**

**విశ్వంభర, ఆత్మకూరు(ఎం)మే 25 :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలంలో తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలిని యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్‌యూఐ నాయకులు ఓటర్లను కోరారు. శనివారం నల్గొండవరంగల్‌ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపునకు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు ఆత్మకూర్ మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ఎద్దు వెంకన్న, ఎలగంధుల శ్రీను, కొండపల్లి ముత్యాలు, తవిటీ వెంకన్న, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు ఎలిమినేటీ మురళి, ఎలగందుల మహేష్, చిత్తర్ల అనిల్, గుండేగాని కిరణ్, తొండల అనిల్, లోడి మహేష్, ధిగోజు భరత్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక వేత్త తొర్ర విష్ణు తల్లిని పరామర్శించిన బీసు చందర్ గౌడ్

**విశ్వంభర, ఆత్మకూరు(ఎం) మే 25 :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండల కేంద్రానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సరస్వతీ విద్యాలయం కరస్పాండెంట్ తొర్ర విష్ణు తల్లి తొర్ర యాదమ్మ పెంటయ్య నేత గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలుసుకున్న ఆత్మకూరు ఎం మాజీ సర్పంచ్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ పరామర్శించారు. అలాగే డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి తొర్ర విష్ణుని ఫోన్ ద్వారా తల్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా యాస లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు

**విశ్వంభర, ఆత్మకూరు(ఎం)మే 25 :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కందడి అనంత రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు గౌడ్, పల్లెర్ల ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి, మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు జన్నాయికోడె నగేష్, పీఏసీఎస్ డైరెక్టర్ తండ నరసింహ, పట్టణాధ్యక్షుడు పోతగాని మల్లేష్, బీసీ సెల్ మండలాధ్యక్షుడు కట్టేకోల హన్మంతు, ఓబీసీ సెల్ మండలాధ్యక్షుడు బత్తిని ఉప్పలయ్య, కిసాన్ సెల్ మండలాధ్యక్షుడు నాగం లక్ష్మారెడ్డి, నాయకులు జన్నాయికోడె యుగంధర్, ఎద్దు వెంకన్న, పంజాల నర్సయ్య, రంగ శ్రీను, నల్లారెడ్డి, రంగ స్వామి, నోముల యాదగిరి, తవిటీ వెంకన్న, పరకాల భాస్కర్, మొలుగు ఉపేందర్, తవిటీ రాములు, ఎలిమినేటీ మురళి, ఎలగంధుల మహేష్, యాస మురళి,బూడిద శేఖర్, చిత్తర్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## క్లాసిక్, పోక్, గ్రూప్ డాన్స్ లలో బహుమతులు గెలుచుకున్న సాయి హన్సిక

**విశ్వంభర, బషీర్ బాగ్ మే 25 :** అఖిల భారతీయ సాంస్కృతిక సంఘ్ పూణేలో నిర్వహించిన ఆల్ ఇండియా మల్టీలింగ్వల్, డ్రామా, డ్యాన్స్, మ్యూజిక్ కాంటెస్ట్, ఫెస్ట్, 20వ కల్చరల్ ఫోరమ్ ఆఫ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్2024 యునెస్కో అధికారిక భాగస్వామ్యంతో నిర్వహించారు. ఇందులో సాయి హన్సిక చక్రత్ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. 14వ సాంస్కృతిక ఒలంపియాడ్ ఆఫ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్, అబుదాబి (యూఏఈ) నవంబర్ 2024కి ఎంపికయ్యారు. అస్సాం, పశ్చిమ బెంగాల్, చండీగఢ్, బెంగళూరు, ఒడిశా, కోల్‌కతా, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, తెలంగాణ మొత్తం 10రాష్ట్రాల నుండీ 4500 మంది విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు. తెలంగాణ విద్యార్థులు వివిధ నృత్య రూపాలపై మొత్తం 21 బహుమతులు గెలుచుకొని మన తెలంగాణా సత్తా చాటారు. బహుమతులు గెలుచుకోవడం పట్ల తల్లితండ్రులుగా ఇది తమకు చాలా గర్వకారణం అని సాయి హన్సిక తల్లిదండ్రులు చక్రత్ సురేందర్, గీత సురేందర్ మరియు శివకుమార్ అన్నారు. 14వ సాంస్కృతిక ఒలంపియాడ్ ఆఫ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్, అబుదాబి (యూఏఈ) నవంబర్ 2024కి సెలెక్ట్ అవడం చాలా సంతోషంగా ఉందని ఇంకా మరిన్ని విజయాలు సాధించాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఆకాంక్షించారు. బహుమతులు గెలుచుకున్నందుకు గురువు డా.ప్రతిభారాజ్ గౌడ్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## స్ట్రాంగ్ రూమ్ సీసీ కెమెరాల కంట్రోల్ రూమ్ పరిశీలన

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**విశ్వంభర, నారాయణఖేడ్ మే 25 :** నర్సాపూర్ బీవీఆర్ఐటీ కళాశాలల్లో ఏర్పాటు చేసిన ఈవీఎం స్ట్రాంగ్ రూమ్, పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్, కంట్రోల్ రూమ్ లను శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ లలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల హాల్ లను, మూడంచెల భద్రత పనితీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల మార్పిడి చేయాలి

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**విశ్వంభర, హైదరాబాద్ మే 25:** వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల మార్పిడి చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో హోటల్ టూరిజం ప్లాజా సోమాజిగూడలో ''ఎనర్జీ ట్రాన్స్మిషన్ ఇన్ ఇండియా ఫోకస్ ఆన్ తెలంగాణ'' అనే అంశంపై నిర్వహించిన వర్క్ షాప్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వర్క్ షాప్ మంచి ఫలితాలు ఇవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. మేధావులు పర్యావరణవేత్తలు కలిసి వాతావరణ పరిరక్షణ క్లీన్ ఎనర్జీ కోసం డాక్యుమెంట్ రూపంలో తమకు ఇస్తే ప్రభుత్వం ద్వారా కచ్చితంగా చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తానని తెలిపారు. వాతావరణంలో చాలా మార్పులు జరిగాయి...కొన్ని సార్లు అంచనాలకు అందకుండా మార్పులు జరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. పంటల మార్పిడి కూడా జరిగిందని, భూమిని రక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. క్లీన్ ఎనర్జీ కోసం తన వంతు కృషి చేస్తానని, వాటర్ బాడీస్‌ను రక్షిస్తామని ప్రత్యేక కమీషన్ ఏర్పాటు చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.



# కేటీఆర్‌పై తీన్మార్ మల్లన్న కేసు

- మాజీ మంత్రి జగదీశ్ రెడ్డీ పీఏ పైన కూడా..
- మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన మల్లన్న
- సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్నారని పిటిషన్
- ఓడిపోతామనే భయంలోనే తప్పడు పోస్టులు
- నీతిమాలిన చర్యలను మానుకోవాలని కేటీఆర్‌కు హితవు

**విశ్వంభర, మేడిపల్లి :** పట్టభద్రుల ఉప ఎన్నికల్లో ఓడిపోతామనే విషయాన్నిజీర్ణించుకోలేని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడు తనపై అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని పట్టభద్రుల శాసన మండలి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న మండిపడ్డారు. శనివారం ఆయన మేడిపల్లి పీఎస్‌లో తనపై అసత్య ప్రచారం చేస్తున్న ఆ ఇద్దరిపై ఫిర్యాదు చేశారు. అనంతరం మల్లన్న మీడియాతో మాట్లాడుతూ కేటీఆర్, జగదీశ్ రెడ్డి పీఏ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని, పోలీసులు దీనిపై దర్యాప్తు జరిపి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తన మనోధైర్యాన్ని దెబ్బ తీయడం ద్వారా తనను ఎదుర్కొలేరని బీఆర్ఎస్ పార్టీ నేతలకు హెచ్చరించారు. కేటీఆర్ నీతిమాలిన చర్యలను మానుకోవాలని సూచించారు. తీన్మార్ మల్లన్నతో ఆయన టీం సభ్యులు ,అంజన్న,రంగయ్య, అనిల్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# యాసంగికి పంటకు సరిపోను ఎరువులు అందుబాటులో ఉన్నాయి

**జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్**



**విశ్వంభర, నారాయణఖేడ్ మే 25 :** యాసంగి సీజన్లో రైతులు వేసుకునే పంటలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ అన్నారు. శనివారం ప్రజాసంకల్పయాత్ర మండల రైతు వేదికలో నాలుగు మండలాల వ్యవసాయ అధికారులు ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో రైతులకు నాణ్యమైన విత్తనాలను ఎమ్మార్పీ ధరలకే డీలర్లు విక్రయించాలని వ్యవసాయ అధికారి గోవింద్ పేర్కొన్నారు. మండల వ్యవసాయ వేదికలో వ్యవసాయ అధికారులకు, డీలర్లకు జరిగిన సమీక్ష సమావేశం ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. డీలర్లు రైతులకు ఎరువులను ఈ పి ఓ ఎస్ ద్వారానే విక్రయించాలని ఆయన సూచించారు. విక్రయాలకు సంబంధించిన రికార్డులన్నీ సక్రమంగా నమోదు చేయాలని తెలిపారు. ఎరువుల దుకాణాలలో స్టాక్ బోర్డ్ అప్డేట్ ఉండేలా అలాగే ఆ దుకాణానికి సంబంధించిన లైసెన్స్ అందరికీ కనిపించేలా ప్రదర్శించాలని అన్నారు. ఏ ఈ ఓ లు క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి నామోదు చేయాలని రైతుల భూములను అనుసరించి ఏ పంట వేస్తే రైతుకు లాభం చేకూరుతుందో ఆ పంట వేయాలని సూచించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శంకరంపేట అల్లాదుర్ మండలం వ్యవసాయ అధికారి రాజేష్ కుమార్, రేగోడు మండల వ్యవసాయ అధికారి జావేద్, ఏక్‌మాల్ మండల వ్యవసాయ అధికారి, శంకరంపేట మండల ఏ డి ఏ రాంప్రసాద్ ఏఈవోలు స్వాతి సుభాష్ కిరణ్ పాటు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకి సేవ



**విశ్వంభర, షాద్ నగర్ మే 25 :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలీపూర్ చౌదమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతి శర్మ, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతులు భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తులకు పోల్కం కృష్ణ, నిర్మల దంపతులు అదేవిధంగా షాద్నగర్ చెందినకు చెందిన పద్మ, వెంకటేష్ ముదిరాజ్, వసంత పద్మ అనిరుద్ కలిసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి పూలమాలతో సన్మానం చేశారు. దేవాలయ అభివృద్ధికి, అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్, రఘునందన్ రెడ్డి, లక్ష్మణ్, కిషన్ నాయక్, రాఘవేందర్, కుసెట్ శ్రీనివాస్ నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మీకాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకర్ గౌడ్, యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య**

**విశ్వంభర, నారాయణఖేడ్ మే 25 :** గ్రామపంచాయతీల నిర్వహణపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నదని మెదక్ జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య అన్నారు. శనివారం నారాయణఖేడ్ మండలం పెద్ద శంకరంపేటలో వైకుంఠధామం, పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్యాలను ఆయన పరిశీలించి విలేకరులతో మాట్లాడారు. గ్రామపంచాయతీల నిర్వహణ మెరుగుపడేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. పల్లె ప్రకృతివనం, వైకుంఠదామం, సెగ్రిగేషన్షెడ్, పల్లెక్రీడా ప్రాంగణం, వననర్సరీలను సందర్శించి వాటి నిర్వహణను పరిశీలించారు. గ్రామపంచాయతీ ఆస్తులను ఎవరు ఆక్రమించిన, ధ్వంసం చేసిన వారిపై చట్టరీత్య చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామపంచాయతీ అనుమతులు లేకుండా ఇండ్ల నిర్మాణం చేపడితే చర్యలు తప్పవన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి వెంకటరాములు, కంప్యూటర్ ఆపరేటర్ నందు తదితరులు ఉన్నారు.

## ప్రతిభ పురస్కారం అందుకున్న సురాపూర్ తన్వి

**విశ్వంభర, వనస్థలిపురం మే 25 :** వనస్థలిపురంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఫంక్షన్ హాల్లో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఆల్ ఈజ్ వెల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో టాలెంట్ & మల్టీ టాలెంట్ అవార్డును ఇంటర్మీడియట్లో అత్యధిక మార్కులు సాధించిన సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీకి చెందిన సురాపూర్ తన్వికి ముఖ్య అతిథిగా పాల్గొన్న టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్ తా మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారిని ఉత్సాహపరచడానికి ప్రతిభా పురస్కారాలు అందిస్తున్న ఫౌండేషన్ ను అభినందించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ

**విశ్వంభర, నారాయణఖేడ్ మే 25 :** మండల పరిధిలోని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పెద్ద శంకరంపేట తహసిల్దార్ గ్రేసీ బాయ్ శనివారం తనిఖీ చేశారు. మండల పరిధిలోని రామోజీ పల్లి కొత్తపేట గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి, కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని వెంటవెంటనే రైస్ మిల్లులకు పంపాలని ఆమె ఆదేశించారు. తాము పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా కొనుగోలు కేంద్రాలకే తీసుకురావాలని రైతులకు తహసిల్దార్ సూచించారు.

## తీన్మార్ మల్లన్నకు మున్నూరు కాపు సంఘం మద్దతు

**విశ్వంభర, అంబర్ పేట మే 25 :** ఖమ్మం వరంగల్ నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లన్నను గెలిపించాలని మున్నూరు కాపు సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ వైస్ చైర్మన్ కట్టెల సుభాష్ కోరారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా తీన్మార్ మల్లన్న మున్నూరు కాపు ఐక్య పోరాట సమితి నాయకులు కట్టెల సుభాష్ ఆధ్వర్యంలో కలిసి మల్లన్నకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కట్టెల సుభాష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు దేశ ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు ఉన్నారని ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న భారీ మెజార్టీతో గెలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు ఐక్య పోరాట సమితి నాయకులు కొండూరు వినోద్ కుమార్, సురేష్ జాన్, సత్యనారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హేమకు సపోర్ట్ చేసిన మంచు విష్ణు



**విశ్వంభర, హైదరాబాద్ :** బెంగుళూర్ ఎలక్ట్రానిక్ సిటీ సమీపంలోని ఓ ఫామ్ హౌజ్‌లో జరిగిన రేవ్ పార్టీ ఇటు టాలీవుడ్‌తో పాటు అటు ఏపీ పాలిటిక్స్‌ను షేక్ చేస్తోంది. ఈ పార్టీకి టాలీవుడ్‌కు చెందిన పలువురు హాజరై డ్రగ్స్ సేవించినట్లు పెద్ద ఎత్తున వార్తలు వినిపిస్తున్నాయి. ఈ ఇష్యూలో టాలీవుడ్ యాక్టర్ హేమ పేరు మారుమోగిపోతుంది. ఈ రేవ్ పార్టీకి హాజరైన హేమ.. డ్రగ్స్ తీసుకున్నట్లు నిర్ధారణ అయ్యిందని జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో నటి హేమ ఇష్యూపై 'మా' అధ్యక్షుడు, హీరో మంచు విష్ణు తొలిసారి రియాక్ట్ అయ్యారు. ఈ వ్యవహారంలో నటి హేమకు మద్దతుగా మంచు విష్ణు ట్వీట్ చేశాడు. హేమపై అసత్య ప్రచారాలు ఆపాలని కోరారు. హేమ దోషిగా రుజువయ్యే వరకు నిర్దోషిగానే భావించాలన్నారు. కొన్ని మీడియా సంస్థలు ఆమె ప్రతిష్టను దెబ్బ తీసేలా నిరాధార ఆరోపణలు చేస్తున్నాయని.. నేరం ప్రూవ్ కాకముందే ఆమె ఇమేజ్‌ను దెబ్బ తీయడం కరెక్ట్ కాదని అన్నారు. పోలీసులు కచ్చితమైన సాక్ష్యాలను అందజేస్తే ఆమెపై మా అసోసియేషన్ తగిన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. పోలీసులు అధికారికంగా చెప్పే వరకు ఆమెపై నిందలు వేయడం ఆపాలని కోరారు.

# ధరణి నిషేధిత జాబితా నుంచి వ్యవసాయ పొలాలు తొలగించాలి



**విశ్వంభర, ఆమనగల్లు మే25:** రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలంలోని కడ్తాల్, కర్కల్ పహాడ్, ముద్విన్ గ్రామాల్లోని పలువురు రైతుల పొలాలు ధరణి నిషేధిత జాబితాలో ఉండడంతో తీవ్ర సమస్యలకు గురవుతున్నారని జెడ్పీటీసీ దశరత్ నాయక్ జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఫార్మాసిటీ ఏర్పాటు కొరకు గతంలో ప్రభుత్వం ఈ ప్రాంతంలో భూములు సేకరించగా రెవెన్యూ మరియు పరిశ్రమల శాఖ అధికారుల మధ్య సమన్వయం లేకపోవడంతో ఫార్మాసిటీ పరిధిలోకి రాని వ్యవసాయ భూములు కూడా నిషేధిత జాబితాలో చేర్చడంతో రైతులు రుణాలు పొందడానికి, వ్యక్తిగత అవసరాల కొరకు క్రయవిక్రయాలు జరుపుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మనోవేదనకు గురై కొంతమంది చనిపోయారని దశరథ్ నాయక్ రంగారెడ్డి జిల్లా స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా పరిశ్రమల శాఖ నుంచి నిషేధిత జాబితాలో ఉన్న వ్యవసాయ భూముల వివరాలు ఇవ్వాలని కోరగా ఈరోజు దశరథ్ నాయక్ కడ్తాల్ పలువురు నేతలతో కలిసి జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ శ్రీలక్ష్మి గారికి వివరాలు అందజేశారు. ఫార్మాసిటీ పరిధిలోనికి రాని వ్యవసాయ భూములను నిషేధిత జాబితా నుంచి వెంటనే తొలగించి రైతులను ఆదుకోవాలని కోరారు. వివరాలు అందజేసిన వారిలో రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నరసింహారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్‌గుప్తా, వైస్ ఎంపీపీ ఆనంద్, ఎంపీటీసీ లచ్చిరాం నాయక్ తదితరులున్నారు.

# తీన్మార్ మల్లన్నకు రెడ్డి సంఘం మద్దతు

**విశ్వంభర, హైదరాబాద్ మే 25:** తెలంగాణ లో రెడ్డి సామాజిక వర్గ పేదల కోసం కార్పొరేషన్ను ఏర్పాటు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రెడ్డి సంఘంతెలంగాణ పూర్తి మద్దతు ఉంటుందని, నల్గొండఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని రెడ్డి సంఘంతెలంగాణ రాష్ట్ర కన్వీనర్ బద్దూరి వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. చైతన్యపురిలోని రెడ్డి సంఘం రాష్ట్ర కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బద్దూరి వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. అందుకే గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు , రెడ్డి కుల బంధువులు మరియు గ్రాడ్యుయేట్స్ అందరూ తమ ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో రెడ్డి సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లా సంజీవరెడ్డి, రాష్ట్ర మహిళ వైస్ ప్రెసిడెంట్ తూర్పు సుమతి రెడ్డి, గ్రేటర్ మహిళ అధ్యక్షురాలు దేవిరెడ్డి విజితా రెడ్డి, రెడ్డి సంఘం రాష్ట్ర యూత్ అధ్యక్షుడు కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర నాయకులు యాదవ్ రెడ్డి, రమణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు రుణమాఫీ చేసి తీరుతాం

- గ్రాడ్యుయేట్ ఓటర్లంతా మల్లన్నను గెలిపించాలి
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**విశ్వంభర, నల్లగొండ మే 25:** కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే దిశగా పాలన సాగిస్తుందని, ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కోరుతూ శనివారం నల్గొండ పట్టణంలోని ఎంఎన్ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన నల్గొండ నియోజకవర్గస్థాయి పట్టభద్రుల సమావేశంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో జరిగే ప్రతి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏండ్లలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర అభివృద్ధి కోసం అన్ని విధాలుగా కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటినీ నిలబెట్టుకుంటామని పేర్కొన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ అమలు చేసి తీరుతామని అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో గ్రాడ్యుయేట్ ఓటర్లంతా తీన్మార్ మల్లన్నకు అండగా నిలిచి గెలిపించాలని కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మల్లన్నపై ఎన్నో కేసులు పెట్టి ఇబ్బందుల గురిచేసిందన్నారు. అయినప్పటికీ తీన్మార్ మల్లన్న కేసీఆర్ ప్రభుత్వ అక్రమాలను ఎండగట్టాడని పేర్కొన్నారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్తకాపు శివసేనారెడ్డి మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న పోటీలో ఉంటే బీఆర్ఎస్ నాయకులు జంకుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ.. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే రాజకీయాల్లో సమూల మార్పులు తీసుకువస్తానని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయిస్తానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే తాను గెలిచినా.. మళ్ళీ రాజీనామా చేస్తానని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు తనను ఓడించడానికి అనేక కుట్రలు, కుతంత్రాలు పన్నుతున్నారని ఆరోపించారు. నిరుద్యోగులు, గ్రాడ్యుయేట్ ఓటర్లంతా ఆలోచించి ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓట్లతో తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గత ఎమ్మెల్సీ ఎన్నికలలో బోగస్ ఓట్లు, వందల కోట్లు ఖర్చు చేసి పల్లా రాజేశ్వర్ రెడ్డి కొన్ని ఓట్ల తేడాతో మాత్రమే తనపై గెలుపొందాడని అన్నారు. ఆయన గెలిచిన తర్వాత నిరుద్యోగులకు ఏమీ చేయలేదని విమర్శించారు. నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, నల్లగొండ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, ఎంపీపీ మనిమద్దే సుమన్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, సీపీఎం నాయకులు ఎండీ సలీం, సయ్యద్ హాషం, మైనార్టీ నాయకులు బషీర్, ఎంఏ ఖాన్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రాడ్యుయేట్ ఓటర్లు పాల్గొన్నారు.



## కేటీఆర్‌పై ఈసీకి ఫిర్యాదు చేస్తాం

- తీన్మార్ మల్లన్నపై ఆయనవి అభ్యంతరకర వ్యాఖ్యలు
- కేటీఆర్ ఆయన కామెంట్స్‌ను ఉపసంహరించుకోవాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌పై మల్లు రవి సీరియస్

**విశ్వంభర, హైదరాబాద్:** తీన్మార్ మల్లన్నపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ నేత మల్లు రవి ఖండించారు. నల్గొండ వరంగల్ ఖమ్మం గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ పార్టీ తరపున పోటీలో ఉన్నారు. ప్రచారంలో భాగంగా కేటీఆర్ విమర్శలు గుప్పిస్తూ, ఆయనపై కేసులు ఉన్నాయని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలకు మల్లు రవి శనివారం కౌంటర్ ఇచ్చారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా మల్లన్న అర్హుడని ఈసీ తెలిపిందన్నారు. కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఈసీకి ఫిర్యాదు చేస్తామన్నారు. తీన్మార్ మల్లన్నపై చేసిన వ్యాఖ్యలను కేటీఆర్ వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ వ్యాఖ్యలపై ఈసీ కూడా చర్యలు తీసుకోవాలని కోరారు.

## స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచాలి

- జూన్ 8న మహాధర్నా, 15న సెక్రటేరియట్ ముట్టడికి రాజారాం యాదవ్ పిలుపు



**విశ్వంభర, నల్గొండ మే25:** అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి విజయభేరీ సభలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఎదుట ప్రకటించిన బీసీ డిక్లరేషన్ కు కాంగ్రెస్ కట్టుబడి ఉండాలని బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజరామ్ యాదవ్ అన్నారు. లోక్ సభ ఫలితాల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారని రాజారాం యాదవ్ ఆరోపించారు. ఇప్పటికే ఎన్నికల కమిషన్, అధికార యంత్రాంగానికి సీఎం ఆదేశాలు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. కులగణన, సామాజిక న్యాయం పేరుతో అసెంబ్లీ ఎన్నికల్లో లబ్ధి పొందిన కాంగ్రెస్ మరోసారి బీసీలను మోసం చేసేందుకు సిద్ధమైందని విమర్శించారు. కులగణన చెయ్యకుండా, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా ఆగమేఘాల మీద స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరం ఏం ఉందని ప్రశ్నించారు. అలాగే కులగణన విధివిధానాల కోసం నిపుణుల కమిటీ ఏర్పాటు చేయడంతో పాటు బీహార్ రాష్ట్రాన్ని మోడల్ గా తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అయినా ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమైతే.. జూన్ 8న ఇందిరాపార్కు వద్ద మహాధర్నా చేస్తామని, అప్పుడు కూడా మొండిగా వెళ్ళితే.. జూన్ 15న సెక్రటేరియట్ ను ముట్టడించనున్నట్లు రాజారాం యాదవ్ ప్రకటించారు. దశాబ్దాల సామాజిక వర్గాల న్యాయమైన డిమాండ్ సాధన కోసం తెలంగాణ తరహాలో మరో పోరాటానికి అంతా సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమ నేత చెరుకు సుధాకర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా కామారెడ్డి సభలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ను నిజాయితీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మైదాసు సంజయ్, ఎంబీసీ జాతీయ కన్వీనర్ సత్యనారాయణ, నాయిబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు నేలపట్ల రమేష్, అడ్వొకేట్ జేఏసీ లొడంగి గోవర్ధన్ యాదవ్, యాదవ సంఘం మహిళా అధ్యక్షురాలు మామిడి పద్మ, కె.పర్వతాలు, ఏ చంద్రయ్య, సంకరబోయిన శివకుమార్, పొడిశెట్టి అరవింద్, మునాస ప్రసన్నకుమార్, పీ ఆనంద్ గౌడ్, జీ దశరథ, వలకీర్తి శ్రీనివాస్, పగిళ్ల కృష్ణ, శివ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**విశ్వంభర, రాయపర్తి :** వచ్చే వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కోరారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో శనివారం మండల కేంద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం ఆవరణలో పార్టీ కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి హాజరైన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ... సౌమ్యుడు, మేధావి, యువకుడు, నిరుద్యోగుల పట్ల ప్రశ్నించే తత్వం కలిగిన వ్యక్తి ఏనుగుల రాకేష్ రెడ్డి అని అతనికి మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిన ఆరు నెలలకే ప్రజలు ఆ పార్టీ పట్ల విముఖత వ్యక్తం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా సక్రమంగా నెరవేర్చలేక పోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కి బూతులు తప్ప వేరే మాటలు రావని అతని నమ్మే పరిస్థితిలో ఎవరూ లేరు అన్నారు. పట్టభద్రులు తెలివైన వారు అని పనిచేసే వారికి వారు పట్టం కడతారని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేష్ రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. ఆయన వెంట నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జీలు చల్మెడ నరసింహారావు, రసమయి బాలకిషన్ ,ఎంపీపీ జినుగు, అనిమిరెడ్డి, జెడ్పిటిసి రంగు కుమార్, జిల్లా నాయకులు గుడిపూడి గోపాలరావు, బిల్లా సుధీర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మూణావత్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.






## హార్డ్ వేర్ పార్కు కంపెనీలో అగ్ని ప్రమాదం

**రూ.5 కోట్ల 53 లక్షల ఆస్తినష్టం**

**పహాడీషరీఫ్ పోలీసులకు బాధితుడు ఫిర్యాదు**

**విశ్వంభర, బడంగ్ పేట్:** శుక్రవారం రాత్రి హార్డ్ వేర్ పార్క్‌లోని శ్రీనాథ్ వోవెన్ ప్యాక్ లిమిటెడ్ కంపెనీలో జరిగిన అగ్నిప్రమాదంలో రూ.5 కోట్ల 53లక్షల ఆస్థి నష్టం సంభవించిందని యజమాని శనివారం రాత్రి పహాడిషరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పహాడీషరీఫ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .... శంషాబాద్ కు చెందిన పిరిడి రాజు (51) కు చెందిన మహేశ్వరం మండల పరిధిలోని రావిరాల గ్రామంలో శ్రీనాథ్ వోవెన్ ప్యాక్ లిమిటెడ్ కంపెనీలో ఈ నెల 24వ తేదీన రాత్రి 8.25 గంటలకు అకస్మాత్తుగా అగ్నిప్రమాదం సంభవించింది. అందులో ప్రధానంగా ప్లాస్టిక్ బ్యాగులు తయారు అవుతుండడంతో మంటలు పెద్ద ఎత్తున విస్తరించాయి. ఆ సమయంలో అందులో చిక్కుకున్న 15 నుంచి 20 మంది కార్మికులు సెక్యూరిటీ సహాయం తో ప్రాణాలతో సురక్షితంగా బయటపడ్డారు. సమాచారం అందుకున్న పహాడిషరీఫ్ పోలీసులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. 6 ఫైర్ ఇంజన్‌ల ద్వారా శనివారం తెల్లవారు జామున 3 గంటల వరకు అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అప్పటికే అందులోని మొక్కలు, యంత్రాలు, కంప్రెషర్‌లు, 16 స్టిచింగ్ మిషన్‌లు, వెల్డింగ్ మిషన్, ఇతర సామాగ్రితో పాటు షెడ్డు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యింది. దీంతో బాధితుడు రాజు రూ.5 కోట్ల 53లక్షల విలువైన సామాగ్రి అగ్నికి ఆహుతయ్యాయని పహాడిషరీఫ్ పోలీసులకు శనివారం రాత్రి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇంతకు అగ్ని ప్రమాదం ఎలా సంభవించిందన్న విషయం తేలాల్సి ఉంది. ఈ కేసును పహాడిషరీఫ్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## బీజేవైఎం ఇంటింటి ప్రచారం

**విశ్వంభర, ఆత్మకూరు(ఎం) మే 25 :** పట్టా బద్రుల ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని బీజేవైఎం నాయకుల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రధానమంత్రి మోదీ చేస్తున్న అభివృద్ధిని తెలియపరుస్తూ.. అదేవిధంగా పట్టభద్రుల ప్రశ్నించే గొంతుక ప్రేమేందర్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని ఆత్మకూరు(ఎం) మండల బీజేవైఎం నాయకులు పట్టభద్రుల ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి, బీజేవైఎం మండల అధ్యక్షుడు పైళ్ల ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి లోడి మహేష్ గౌడ్, ఉపాధ్యక్షుడు ఆకుల రవీందర్, సోషల్ మీడియా కన్వీనర్ బండారు సాయి, లోడి మణికంఠ, బీజేవైఎం అధికార ప్రతినిధులు సూర్య ప్రకాష్, మహేష్, బీజేవైఎం కోశాధికారి వనం మధు, ఉపాధ్యక్షులు గంగాపురం సాయి, మహేష్ , బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



## పట్టభద్రుల్లో రాకేష్ రెడ్డే మెరుగైన అభ్యర్థి

- రేవంత్ రెడ్డి ఎన్ని నోటిఫికేషన్లు ఇచ్చారో చూపించాలి
- కాంగ్రెస్, బీజేపీ లకు ఓటేస్తే ప్రశ్నించే గొంతుకే ఉండదు
- మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి
- పేటలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



**విశ్వంభర, సూర్యపేట మే 25:** వరంగల్‌ఖమ్మం నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీచేస్తున్న అందరిలో బీఆర్ఎస్ కి చెందిన రాకేష్ రెడ్డే మెరుగైన అభ్యర్థి అని మాజీమంత్రి, స్థానిక శాసన సభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో చివరి రోజు ఆయన సూర్యపేటలోని ప్రభుత్వ కార్యాలయాలు, సువెన్ కంపెనీల్లో పట్టభద్రులైన ఓటర్లను కలిసి ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యతో పాటు విజ్ఞానంతో కూడిన మంచి అభ్యర్థిని గెలిపించుకుని చైతన్యాన్ని నిరూపించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో ఇచ్చిన నోటిఫికేషన్ ద్వారా వచ్చిన ఉద్యోగాలను తామే ఇచ్చామన్న కాంగ్రెస్ మాటలకు ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. అసలు అధికారం చేపట్టిన నాటి నుంచి రేవంత్ రెడ్డి ఎన్ని నోటిఫికేషన్లు ఇచ్చారో చూపించాలని ప్రశ్నించారు. ఉద్యోగాలిచ్చామని నిస్సిగ్గుగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. 90 శాతం దొడ్డు వడ్లు పండుతుంటే సన్న వడ్లకే బోనస్ అనడం హాస్యాస్పదమన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ మాయమాటలు ప్రజలు నమ్మారు కానీ ఇప్పుడు వారిని నమ్మే పరిస్థితి లేదన్నారు. రాకేష్ రెడ్డిని గెలిపించి ప్రభుత్వంపై ఉన్న నిరసనను తెలియజేయాలన్నారు. మరోమారు మాయమాటలు నమ్మి కాంగ్రెస్, బీజేపీలకు ఓటేస్తే ప్రశ్నించే గొంతుకే ఉండదన్నారు. అన్ని రంగాల పట్టభద్రుల సమస్యలపై కొట్లాడే విద్యావంతుడు ప్రశ్నించే గొంతుక రాకేష్ రెడ్డి గెలుపు ఖాయమైనట్లేనని ధీమా వ్యక్తం చేశారు. ప్రధానంగా పట్టభద్రులంతా విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ట్రై కార్ మాజీ చైర్మన్ రామచందర్ నాయక్, మున్సిపల్ చైర్పర్సన్ పెరుమల్ల అన్నపూర్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, నాయకులు మరిపెద్ది శ్రీనివాస్ గౌడ్, తాహెర్ పాషా, సుంకరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నో పార్కింగ్ స్థలంలో వాహనాలను నిలిపితే కఠిన చర్యలు


- అంబర్ పేట ట్రాఫిక్ సీఐ లెనిన్ బాబు
- రోడ్డుకు ఇరువైపులా నిలిపిన వాహనాలను తొలగించిన ట్రాఫిక్ పోలీసులు
- స్థానికుల ఫిర్యాదుతో స్పందించిన సీఐ





**విశ్వంభర, అంబర్ పేట, మే 25:** అంబర్ పేట నియోజకవర్గం లకోటియా స్కూల్, గ్రీన్ ల్యాండ్ హోటల్ నుంచి పటేల్ నగర్ వరకు రోడ్డుకు ఇరువైపులా ట్రాలీ ఆటోలు డీసీఎంలు కార్లు తదితర వాహనాలను పార్కు చేయడంతో అటువైపు రాకపోకలు కొనసాగిస్తున్న ఆర్టీసీ బస్సు, ద్విచక్ర వాహనాలు, ఆటోల డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానిక ప్రజలు కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్ వెంటనే తన అనుచరులు బీటీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు రంగు ఉదయ్ గౌడ్, నాగేష్ ముదిరాజ్, సమీర్, సంతోష్ చారి, సద్దాం తదితరులు అంబర్ పేట సిఐ లెనిన్ బాబును కలిసి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో వినతి పత్రం అందజేసి వాహనాలను తొలగించాలని కోరారు. తక్షణమే స్పందించి రంగంలోకి దిగిన సీఐ లెనిన్ బాబు తన సిబ్బందితో కలిసి రోడ్డుకు ఇరువైపులా ఉన్న వాహనాలను పూర్తిగా తొలగించారు. దీంతో వాహనదారులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సాఫీగా రాకపోకలు కొనసాగించారు. ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించిన ట్రాఫిక్ సిఐ లెనిన్ బాబును కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్, స్థానిక ప్రజలు శభాష్ సిఐ లెనిన్ అని ప్రశంసించారు. ఈ సందర్భంగా లెనిన్ బాబు మాట్లాడుతూ రోడ్డుకి ఇరువైపులా వాహనాలను అక్రమంగా పార్కింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, దీంతోపాటు చలాన్లను విధిస్తామని హెచ్చరించారు. ఆర్టీసీ బస్సులకు వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రతి రోజు లకోటిగా స్కూల్ నుంచి పటేల్ నగర్ చౌరస్తా వరకు తమ ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పర్యవేక్షణ ఉంటుందన్నారు.

# కార్తికేయ భజే వాయు వేగం ట్రైలర్ విడుదల..



విశ్వంభర, సినిమా : 'బెదురులంక 2012' చిత్రంతో మంచి విజయాన్ని అందుకున్న హీరో కార్తికేయ నటిస్తున్న మూవీ 'భజే వాయు వేగం'. ప్రశాంత్ రెడ్డి చంద్రపు దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ బ్యానర్ మీద రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రంలో ఐశ్వర్య మీనన్ కథానాయిక. హ్యాపీ డేస్ ఫేమ్ రాహుల్ టైసన్ కీలక పాత్రను పోషిస్తున్న ఈ చిత్ర షూటింగ్ ఎప్పుడో పూర్తి అయ్యింది. ఈ సినిమా మే 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈక్రమంలో చిత్ర బృందం ప్రమోషనల్ కార్యక్రమాల్లో వేగంగా పెంచింది. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన ఫస్ట్ లుక్, టీజర్, పాటలు ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ చిత్ర ట్రైలర్‌ను విడుదల చేశారు. 'హైదరాబాద్ మొత్తాన్ని అలర్ట్ చేసాం.. ప్రతి చెక్‌లోనూ క్లీన్‌గా చెక్ చేస్తున్నాం.' అనే వాయిస్ ఓవర్‌తో ట్రైలర్ ప్రారంభమైంది. ట్రైలర్ చూస్తుంటే.. డబ్బులున్న బ్యాగ్‌ను హీరో కార్తికేయ తీసుకువెళ్లినట్లుగా తెలుస్తోంది. ఆ బ్యాగు కోసం కొన్ని గ్రూపులు అతడి వెంట పడుతుంటాయి. మరీ డబ్బులున్న బ్యాగ్ కార్తికేయకు ఎలా దొరికింది? వాటితో అతడు ఏం చేశాడు? తన వెంట పడుతున్న వారి నుంచి అతడు ఎలా తప్పించుకున్నాడు వంటి విషయాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందే. కాగా.. మొత్తానికి ట్రైలర్ సినిమాపై అంచనాలను పెంచింది.



# అక్షరాల రూ.105 కోట్ల డ్రెస్

విశ్వంభర, సినిమా : కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ ప్రస్తుతం అట్టహాసంగా సాగుతోంది. ప్రపంచవ్యాప్తంగా సినీ తారలంతా కళ్లు చెదిరే డ్రెసుల్లో తమ అందాలను ఆరబోస్తూ ఈ రెడ్ కార్పెట్‌పై మెరుస్తుంటారు. వీరిలో భారత సినీ నటుల తళుకు బెళుకులు ఉంటాయి. అయితే రెడ్ కార్పెట్‌పై మెరిసిన ఇండియన్ హీరోయిన్స్‌లో ఊర్వశి రౌతేలా మాత్రం అందరినీ షాక్‌కు గురి చేసింది. ఆమె ఏకంగా రూ.105 కోట్ల విలువగల రెండు డ్రెస్సులను ధరించి ఆశ్చర్యపరిచింది. మరోవైపు రెడ్ కార్పెట్‌పై అందాల తార ఐశ్వర్య రాయ్‌తో పాటు జాక్వెలిన్ ఫెర్నాండెజ్, కియారా అద్వానీ, అదితి రావ్ హైదరీ, శోభితా ధూళిపాళ్ల, 11 ఏళ్ల తర్వాత తొలిసారి ప్రీతి జింటా సహా పలువురు మెరిశారు.

# చరిత్ర సృష్టించిన అనసూయ సేన్‌గుప్తా



విశ్వంభర, సినిమా: 77వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో అనసూయ సేన్‌గుప్తా చరిత్ర సృష్టించింది. ఈ ప్రతిష్టాత్మక చలన చిత్రోత్సవంలో అనసూయ సేన్‌గుప్తా ఉత్తమ నటి అవార్డును గెలుచుకున్న మొదటి భారతీయురాలుగా రికార్డు సృష్టించారు. బల్గేరియన్ చిత్రనిర్మాత కాన్‌స్టాంటిన్ బోజనోవ్ దర్శకత్వం వహించిన 'షేమ్‌లెస్' చిత్రానికి గాను ఆమె ఈ అవార్డును అందుకున్నారు. ఈ చిత్రంలో, అనసూయ ఒక సెక్స్ వర్కర్‌గా నటించింది. ప్రతిష్టాత్మకమైన కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో అనసూయ సేన్‌గుప్తా అన్ సెర్టెన్ రిగార్డ్ విభాగంలో ఉత్తమ నటిగా ఎంపికైంది. అనసూయ తన అవార్డును గే కమ్యూనిటీ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అట్టడుగు వర్గాల ధైర్యసాహసాలకు అంకితం చేసింది. అవార్డు అందుకున్న అనంతరం ఆమె చేసిన ప్రసంగంలో, 'అందరికీ సమానత్వం కోసం పోరాడేందుకు మీరు స్వలింగ సంపర్కులు కానవసరం లేదు. మనం చాలా చాలా మంచి మనుషులుగా ఉండాలి అంటూ తెలిపింది.

# 'డియర్ ఉమ' అంటున్న సుమయా రెడ్డి



విశ్వంభర, సినిమా: టాలీవుడ్‌కు తెలుగమ్మాయిలు రావడమే కష్టం అనుకుంటున్న సమయంలో.. ఓ తెలుగమ్మాయి హీరోయిన్‌గా రావడమే కాకుండా.. రైటర్ ప్లస్ నిర్మాతగానూ సత్తా చూపించబోతున్నారు. సొంతంగా ఓ కథ రాసుకుని.. త్వరలోనే ఓ సినిమాతో ఆడియన్స్ ముందుకు వస్తున్నారు. తెలుగు ఇండస్ట్రీకి చాలా మంది అమ్మాయిలు వస్తుంటారు కానీ ప్రేక్షకులకు కొందరు మాత్రమే గుర్తుంటారు. ఇప్పుడు సుమయా రెడ్డి అనే అమ్మాయి ఇదే చేస్తున్నారు. 'డియర్ ఉమ' అనే సినిమాతో హీరోయిన్‌గా పరిచయం అవుతున్నారు సుమయా. ఈ సినిమాకు ఆమె కథ అందించడమే కాక.. హీరోయిన్‌గా నటిస్తూ నిర్మిస్తున్నారు కూడా. ఇప్పటికే షూటింగ్ పూర్తైన ఈ చిత్రం జూన్‌లో విడుదల కానుంది. పృథ్వీరాజ్ అంబర్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి సాయిరాజేశ్ మహాదేవ్ దర్శకుడు. షూటింగ్ పూర్తి చేసుకున్న సందర్భంగా ముచ్చింతల్‌లోని శ్రీ త్రిదండి చినజీయర్ స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. సినిమా ప్రమోషన్ కోసం ఇక్కడికి రాలేదని.. స్వామి వారి ఆశీస్సుల కోసమే వచ్చానన్నారు సుమయా రెడ్డి. డియర్ ఉమ కచ్చితంగా ప్రేక్షకులను నచ్చుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

# పుష్ప 2లోకి సిద్ధప్ప ఎంట్రీ..

విశ్వంభర, సినిమా : ప్రపంచవ్యాప్తంగా సినిమా ప్రేక్షకులు ఎదురుచూస్తున్న మోస్ట్ అవైటెడ్ చిత్రాలలో పుష్ప 2 ది రూల్ ఒకటి. పుష్ప ది రైజ్ తో బ్లాక్ బస్టర్ అందుకున్న అల్లు అర్జున్ ప్రస్తుతం ఈ సినిమా సీక్వెల్‌లో బిజీగా ఉన్నాడు. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో రష్మిక మందన్న కథానాయికగా నటిస్తుంది. ఇప్పటికే మూవీ నుంచి టీజర్‌తో పాటు ఫస్ట్ సింగిల్‌ను విడుదల చేయగా.. యూట్యూబ్‌లో రికార్డు వ్యూస్‌తో దూసుకుపోతున్నాయి. ఇక ఈ మూవీలో రావు రమేష్ సిద్ధప్ప అనే పొలిటికల్ లీడర్ పాత్రలో నటిస్తున్నాడు. అయితే నేడు రావు రమేష్ పుట్టినరోజు. ఈ సందర్భంగా రావు రమేష్‌కు బర్త్ డే విషెస్ తెలుపుతూ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇక ఈ పోస్టర్ చూస్తే.. పుష్ప 2లో కూడా రావు రమేష్ మరోసారి తన నటవిశ్వరూపం చూపించబోతున్నట్లు తెలుస్తుంది. ఇక ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తుండగా.. సునీల్, అనసూయ, అజయ్ ఘోష్, డాలీ ధనుంజయ, ఫహాద్ ఫాసిల్, అజయ్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.




# ఆరేళ్ల తర్వాత ఫైనల్‌కు చేరిన సన్‌రైజర్స్ హైదరాబాద్



విశ్వంభర, స్పోర్ట్స్ : సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు అదరగొట్టింది. చెపాక్ వేదికగా రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన క్వాలిఫయర్ 2 మ్యాచ్‌లో 36 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ విజయంతో ఫైనల్‌కు దూసుకువెళ్లింది. కాగా.. సన్‌రైజర్స్ ఆరేళ్ల తరువాత ఫైనల్‌కు చేరుకోవడం ఇదే తొలిసారి. 2016లో డేవిడ్ వార్నర్ సారథ్యంలో సన్‌రైజర్స్ కప్పు కొట్టగా.. 2018లో ఫైనల్ మ్యాచ్‌లో చెన్నై చేతిలో ఓడిపోయింది. ఇక ఆదివారం కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ తొలుత బ్యాటింగ్ చేసింది. నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టానికి 175 పరుగులు చేసింది. హెన్రిచ్ క్లాసెన్ (50; 34 బంతుల్లో 4 ఫోర్లు) హాఫ్ సెంచరీ చేశాడు. రాహుల్ త్రిపాఠి (37; 12 బంతుల్లో 5 ఫోర్లు, 2సిక్సర్లు) రాణిచాడు. రాజస్థాన్ బౌలర్లలో అవేశ్ ఖాన్, ట్రెంట్ బౌల్ట్ చెరో 3 వికెట్లు తీశారు. సందీప్ శర్మ 2 వికెట్లు పడగొట్టాడు. అనంతరం లక్ష్య ఛేదనలో రాజస్థాన్ తడబడింది. నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 139 పరుగులకే పరిమితమైంది. ధ్రువ్ జురెల్ (56నాటౌట్; 35 బంతుల్లో 7 ఫోర్లు, 2సిక్సర్లు), యశస్వి జైస్వాల్ (42; 21బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్లు) మెరుపులు మెరిపించినప్పటికీ మిగిలిన వారు విఫలం కావడంతో ఓటమి తప్పలేదు. హైదరాబాద్ బౌలర్లలో షాబాద్ 3, అభిషేక్ శర్మ 2 వికెట్లు తీశారు. పాట్ కమిన్స్, నటరాజన్‌లు చెరో వికెట్ సాధించారు.

### ఓ ఐపీఎల్ సీజన్‌లో అత్యధిక వికెట్లు తీసిన కెప్టెన్లు వీరే..

- షేన్ వార్న్ (రాజస్థాన్ రాయల్స్) - 2008లో 19 వికెట్లు
- అనిల్ కుంబ్లే (రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు) - 2010లో 17 వికెట్లు
- పాట్ కమిన్స్ (సన్‌రైజర్స్ హైదరాబాద్) - 2024లో 17 వికెట్లు
- రవిచంద్రన్ అశ్విన్ (పంజాబ్ కింగ్స్) - 2019లో 15 వికెట్లు
- షేన్ వార్న్ (రాజస్థాన్ రాయల్స్) - 2009లో 14 వికెట్లు

### కమిన్స్ అరుదైన ఘనత..

హైదరాబాద్ కెప్టెన్ పాట్ కమిన్స్ అరుదైన ఘనత సాధించాడు. ఓ ఐపీఎల్ సీజన్‌లో అత్యధిక వికెట్లు సాధించిన రెండో కెప్టెన్‌గా కమిన్స్ చరిత్ర సృష్టించాడు. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు కమిన్స్ 17 వికెట్లు తీశాడు. కాగా.. ఈ జాబితాలో షేన్‌వార్న్ తొలి స్థానంలో ఉన్నాడు. 2008 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్‌గా ఉన్న షేన్ వార్నర్ 19 వికెట్లు పడగొట్టాడు. వీరిద్దరి తరువాత అనిల్ కుంబ్లే ఉన్నాడు.

# ధోనీ అంటేే అలా ఉంటది మరి..




విశ్వంభర, స్పోర్ట్స్ : 2024 ఐపీఎల్‌లో చెన్నై స్టార్ బ్యాటర్ ఎమ్ఎస్ ధోనీ ఫ్యాన్‌బేస్ అసాధారణమైందని లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ కోచ్ జస్టిన్ లాంగర్ అన్నాడు. ధోనీకి ఇదే ఆఖరి ఐపీఎల్ సీజన్ అని ప్రచారం సాగుతున్న నేపథ్యంలో చెన్నై మ్యాచ్ లకు తలా ఫ్యాన్స్ భారీ సంఖ్యలో హాజరయ్యారు. హోం గ్రౌండ్, నాన్ హోం గ్రౌండ్ అని తేడా లేకుండా సీఎస్కే మ్యాచ్‌లు ఎక్కడ ఉంటే ఆ స్టేడియానికి ధోనీ ఫ్యాన్స్ పోటెత్తారు. నెం. 7 జెర్సీ ధరించి, 'ధోనీ ధోనీ' నామస్మరణతో మైదానాలను మార్మోగించారు. అయితే తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న లాంగర్ ధోనీ ఫ్యాన్‌బేస్ చూసి ఆశ్చర్యపోయినట్లు చెప్పాడు. 'ధోనీకి అసాధారణమైన ఫ్యాన్‌బేస్ ఉంది. ఈ సీజన్‌లో చెన్నైతో మేం రెండు మ్యాచ్‌లు ఆడాం. ఒకటి లఖ్‌నవూ, రెండోది చెన్నైలో. అయితే లఖ్‌నవూ సీటింగ్ కెపాసిటీ 50వేలు. అందులో దాదాపు 48వేల మంది నెం. 7 జెర్సీ ధరించి ధోనీకి మద్దతు తెలిపారు. మా హోం గ్రౌండ్‌లో ధోనీకి అంత ఆదరణ చూసి నేను నమ్మలేకపోయా. ఇక చెన్నై వెళ్తే స్టేడియంలో 100 శాతం ధోనీ జెర్సీలే. నిజంగా నాకు నమ్మశక్యం కాలేదు' అని లాంగర్ అన్నాడు.

'సన్‌రైజర్స్‌కు అభినందనలు..

# ఆల్ ది బెస్ట్' కేటీఆర్ ట్వీట్

విశ్వంభర, స్పోర్ట్స్ : ఐపీఎల్ 17వ సీజన్‌లో ఫైనల్‌కు దూసుకెళ్లిన సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరెంజ్ ఆర్మీకి అభినందనలు తెలిపారు. టైటిల్ పోరులో విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ కేటీఆర్ ఎక్స్ వేదికగా ఒక పోస్ట్ పెట్టారు. 'సన్‌రైజర్స్ జట్టుకు అభినందనలు.. ఆల్ ది బెస్ట్' అని ఆయన రాసుకొచ్చారు. 17వ సీజన్‌లో రికార్డు స్కోర్లతో ప్రకంపనలు సృష్టించిన సన్‌రైజర్స్ టైటిల్ వేటకు సిద్ధమైంది. ఆదివారం మే 26న చెన్నైలోని చెపాక్ స్టేడియంలో కోల్‌కతా నైట్ రైడర్స్‌ను ఢీ కొట్టనుంది.

# హార్దిక్ పాండ్యా విడాకులు..

### ఆస్తిలో 70 % వాటా ఇచ్చి భార్యకే?

విశ్వంభర, స్పోర్ట్స్ : టీమ్ ఇండియా క్రికెటర్ హార్దిక్ పాండ్యాకు దెబ్బ మీద దెబ్బ తగిలినట్లుగా అయింది. ముంబయి ఇండియన్స్ కెప్టెన్‌గా విఫలమైన అతడు పర్సనల్ లైఫ్‌లోనూ కష్టాలు పడుతున్నట్లు తెలుస్తోంది. తన భార్య నటాషాతో విడిపోతున్నాడంటూ రెండు మూడు రోజుల నుంచి వార్తలు జోరుగా వినిపిస్తున్నాయి. ఈ జంట కోర్టును ఆశ్రయించినట్లు సోషల్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఒకవేళ విడాకులు మంజూరు అయితే హార్దిక్ భరణం కింద తన ఆస్తుల్లో 70 శాతం తనకు, తన కొడుకుకు చెందాలని నటాషా విడాకుల నోటీసులో పేర్కొన్నట్లు ప్రచారం సాగుతోంది. ఈ ఏడాది ఆరంభంలో వరుసకు అన్న అయిన వైభవ్ పాండ్యా వ్యాపారంలో రూ.4.3కోట్లు మోసం చేసి హార్దిక్‌కు టోపీ పెట్టాడు. ఈ విషయంపై కోర్టుకెక్కి న్యాయపోరాటం చేస్తున్నాడు హార్దిక్. ఇప్పుడు నటాషాతో బ్రేకప్ కూడా వాస్తవమైతే మరో కేసులోనూ హార్దిక్ కోర్టు చుట్టూ తిరుగుతున్నట్టే! ఇక ముంబయి కెప్టెన్సీ విషయంలోనూ విఫలమై ఘోర విమర్శలను ఎదుర్కొంటున్నాడు.



Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com